M. Reg. No. 3152. | ప్రతి 3 అణాలు | 11-8-50 శుక్రవారము

జమీన్ రైతు

ఈ వారంలో—
- అంటుంటారు....
- ప్రశ్నలు, సమాధానములు
- బహిరంగలేఖలు....
- చిత్రజగత్....
- ఏకులం ఎక్కువలాభం పొందుతున్నది:....

సంపుటి 22 | సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 32

నెల్లూరు పంచాయితీ ఎన్నికలు

అల్లూర్లో కొట్లాట : మోపూర్లో బాలెట్ కాగితాలు మాయం!

సూళ్లూరుపేట, గూడూరు, ఆత్మకూరు, పొదిలి ఉదయగిరి రాజీగా పరిష్కార మయ్యాయి

పాటిల్ తీర్పు ఫలితంగా నానారాజకీయ గోత్రీయులకు కాంగ్రెస్ నీడ యిచ్చింది

నెల్లూరుజిల్లాలో ఒకసారి ఎట్లనో ప్రశాంతంగా పరిష్కారమైపోయిన కాంగ్రెస్ పంచాయితీ ఎన్నికల వాదానికి పాటిల్ పుణ్యమాఅని. కాదు. రామకృష్ణారెడ్డిధర్మమాఅని తిరగా సంప్రాప్తించాయి. వెంకటగిరి, నెల్లూరు, దర్శితాలూకాలు తప్ప కొరక అన్నితాలూకాలలో ఎన్నికలుజరగాలన్నారు. వచ్చిన నామినేషన్లన్నీ ఎన్నికవుపెట్టమని పాటిల్ వుత్తర్వు చేశాడు.

☘ ☘ ☘

పాటిల్ చే నెల్లూరుజిల్లాకు నియమింపబడ్డ యస్. ఏ. రానే 8 తేదీ సాయంత్రం యిచ్చట కొచ్చాడు.

అతోలా సాయంకాలమే పి. సి. సి. నుండి, కాలవ్యవధిచాలనందున, ఎన్నికాధికారుల వివాదాలవల్ల కోవూరు, కందుకూరుతాలూకాల ఎన్నికలు 10 తేదికి వాయిదా వేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీకి టెలిగ్రాంవచ్చిందట. కాని అప్పటికే ఎన్నికాధికారులు వారి వారి పంచాయితీలకు పోయారని, ఎన్నికలు నిలుపుదలచెయ్యడం సాధ్య పడదని జిల్లాకాంగ్రెస్ కమిటీవారు రానేకు చెప్పుకొన్నారట.

రామకృష్ణారెడ్డిమాత్రం ఎన్నికలు వాయిదా పడినవిషయం అందరికి తెలుసునని, అందువల్ల వాయిదా వేయవచ్చునని చెప్పారట.

ఈ వివాదమెందుకు, కొన్ని పంచాయితీలకు పోయి ఎన్నికాధికార్లను విచారిస్తే తేలిపోతుందని అప్పటి కప్పుడు రాత్రి 1 గం. కు బయలుదేరి రాజుపాలెం, బొడ్డువారిపాలెం, కోవూరు. మరికొన్ని చోట్లకుపోయి విచారించగా ఎన్నికల వాయిదా సంగతి తమకు తెలియదని, తాము 9 తేది ఎన్నికలు జరుపుటకు సిద్ధంగావున్నామని తెలియజేశారట. దానితో 9 తేది ఎన్నికలు కొన

—కొరకు 6 వ పేజీలో

కోర్టునుండి మరొక లేగుంటపాడు కమ్యూనిస్టు పరారీ!!!

8-1-50 తేది అర్ధరాత్రివేళ లేగుంటపాడులో బస్వారెడ్డి శంకరయ్య ప్రభృతుల మీటింగు జరుగుచుండగా, అరెస్టుగావింపబడి, జామీనుమీద విడుదలయి పరారీలో వుండిన మదిటిగోల్ల పాల్ 4 తేది దొరికాడట. 7 తేది కావలి అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజస్ట్రేటు కోర్టుకు హాజరు పెట్టగా, గుడ్డలు మార్చుకుంటూ, పోలీసు కళ్లు గప్పి సంకెళ్లతో సహా తిరుగా పరారు చిత్తగించాడట!!!

ఈ ల్బాదంలోనే అరెస్టయి, జామీను మీద వుండి, స్వర్ణా పెద్దయ్య పరారైన విషయం "జమీన్ రైతు" పాఠకులకు తెలిసిందే.

బహిరంగ లేఖలు

శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు,
"సుదర్శన మహల్"
నెల్లూరు.

ఆర్యా,

"సుదర్శనమ్మ మహిళా కాలేజీ" విషయమై అందరూ అడుగుతున్నారు. ఇతరులు అడగడ మేమిటి? మాకూ నిరంతరం ఆవేదన్యాయే. నెయ్య గలిగిన దక్షులు, వుదారులు, సమర్థులు రస్సిగలవారు. వుద్దేశ్యమున్నవారు. జిల్లాలో ధనవంతులెందరో వున్నారనుకోండి. ఏమిలాభం? కస్తూరిబా విద్యాలయం యిక రెండు సంవత్సరాలలో స్వయంపోషకం కాగలదు. ఇక కాలేజీవిశ్వేమి భుజస్కంధములమీద వున్నది. దేశకాలపాత్రలు మిమ్ముల త్వరపెడుతున్నవి. కేవలధర్మాలు శాశ్వతంగావు. త్వరపడండి స్వామి!

—జమీన్ రైతు.

—కొరకు ఆఖరు పేజీలో

రంగ మార్తాండ రణదివే స్థానంలో, చండప్రచండ రాజేశ్వరరావు రావడమేనా మార్పు!

లోకాభిరామాయణం

*** చండి జగన్నాధం ***

పి.సి. జోషీని పార్టీలోనుంచి వెళ్ళగొట్టడం, సర్దార్ పటేలుకు డాంగే ఇచ్చిన జవాబు: ఈ రెండూ కమ్యూనిస్టుపార్టీ విధానంలో భేదం వుండబోదని రుజువుచేస్తున్నవి. ఎన్నికలలో సెక్యు సాధ్యమైనన్ని బహిరంగవేదికలద్వారా ఆ విధానమునే ప్రచారంచేయడానికి పూనుకుంటుంది. రంగమార్తాండ రణదివే స్థానంలో, చండప్రచండ రాజేశ్వరరావు రావడమేనా మార్పు?

—కొరకు ఆఖరు పేజీలో

కనిగిరితాలూకా నేరేడుపల్లెపై కమ్యూనిస్టుల దాడి: మునసీఫ్ హత్య : కరణం యిల్లు దోపిడి

— 6 పేజీ చూడండి

సీతారామాంజనేయ టాకీసులలో
గూడూరు — పల్లెటూరిపిల్ల (తెలుగు) 2-వ వారము
కోవూరు — గుణసుందరి (తెలుగు) 5-వ వారము
నెల్లూరు మణిటాకీస్‌లో ✱ 12-8-50 నుండి
నవరసచిత్రం 'అంగూర్ బాల' గొప్పహిందీచిత్రంబు

విభిన్నరుచుల సంతృప్తికై చౌచౌ ప్రదర్శనాలవలె చిత్రాలు నిర్మించటం సమంజసంగాదు

★

జూలై 31 తేదీ దక్షిణభారత సినీ టెక్నిషియన్ల సంఘపు సప్తమ వార్షికోత్సవం మద్రాసులో హిందూ పత్రిక సహాయ సంపాదకులైన శ్రీ రఘునాథయ్యర్ గారి అధ్యక్షతన జరిగింది.

విభిన్నరుచుల సంతృప్తికై చౌ చౌ ప్రదర్శనాలవలె చిత్రాలను నిర్మించరాదని, ప్రేక్షకులు సహకరించే చిత్రాల నిర్మాణమే ఫిలిం పరిశ్రమను సుస్థిరం చేయగలదని ఆధ్యక్షుడు, పరిశ్రమకు జీవనాధారులైన టెక్నిషియన్లను విశ్రాంతి విరామాలు లేకుండా కష్టపెట్టడం తగదనీ, నిర్మాతలు వారికి సమృద్ధిగా ప్రతిఫలం యివ్వవలెననీ, వారికి యిప్పటికంటె ఎక్కువ జీతాలిచ్చి వారి సహకారంతో చక్కటి చిత్రాలు నిర్మించాలనీ సూచించారు.

టెక్నిషియన్ల సంఘాధ్యక్షుడు శ్రీ యల్. వి. ప్రసాద్, తమ సంఘ ప్రాధాన్యాన్ని గుర్తించినందుకు ఫిలిం విచారణసంఘ అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ గారికి కృతజ్ఞతను వెల్లడించి, టెక్నిషియనులకు ఉద్యోగహామీ లేకపోవడం వల్లనూ, వారు నిర్లక్ష్యం చేయబడటంవల్లనూ పరిశ్రమకు స్థాయిలభించలేదనీ, టెక్నిషియన్లకు పరిశోధనావకాశము, క్రొత్తవిధానాల నవలంబించుటకు అనుకూలతా వుంటే మంచి చిత్రాల నిర్మాణం కాగలదనీ, పెద్ద స్టుడియోలలో పరిశోధన శాలలను ఏర్పరచవలెననీ సూచనలు చేసారు.

సంఘ కార్యదర్శి కృష్ణస్వామిగారు తమ సభ్యత్వం 450 కి పెరిగిందని, సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం వుచితంగా స్థలం యిస్తానన్నదనీ, తెలిపారు. భవననిధికి ఐదువేల రూపాయలు విరాళమిచ్చిన శ్రీ కడారు నాగభూషణంగారికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ హెచ్. యం. రెడ్డిగారు నిర్మాతలు ఇప్పుడిస్తున్న దానికంటె ఎక్కువజీతాలను టెక్నిషియన్లకు యివ్వలేదని, వారే కొంతమందిచేరి ఒక పెట్టుబడిదారుని సహకారంతో సొంతగా ఏడాదికి ఒకటో రెండో చిత్రాలనునిర్మించి ఆవిధంగా వచ్చిన లాభాలను వుపయోగ పెట్టుకోమన్నారు.

కె. సుబ్రహ్మణ్యం, ఎ. ఎస్. స్వామి, ఆర్. కృష్ణమూర్తి మొదలైనవారుకూడా వుపన్యసించారు. —— ....మా. వి.

"42" చిత్రంపై బెంగాల్లో నిషేధం తొలగింపు

హేమేన్ గుప్తగారిచే హిందీలో నిర్మించబడిన "42" అనే చిత్రంపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం విధించిన నిషేధం తొలగించబడునట్లు తెలుస్తున్నది. ఈచిత్రంలో 1500 అడుగులు కత్తిరించిన తర్వాత పశ్చిమబెంగాల్ సెన్సార్ బోర్డు ఆమోదించటం జరిగింది. ప్రభుత్వ హోంశాఖవారి నుంచి సెన్సారు సర్టిఫికేటుకోసం ఎదురు చూస్తున్నారు.

——

నర్గిస్‌కు లక్షాయాభైవేలు

—x—

ప్రకాశ్ పిక్చర్స్‌వారు క్రొత్తగా తయారు చేయబోతున్న చిత్రంలో నటించడానికి నర్గిస్‌ను తీసుకొన్నారట. ఈమెకు లక్షా యాభైవేల రూపాయలు యిస్తారట.



'జీవితం' హీరో!
'నా. పతి టి. ఆర్. రామచంద్రన్.'

అనార్కలి

ఫిలింకార్ వారు "రాణి" అను పౌరాణిక చిత్రాన్ని 'అనార్కలి' అను చారిత్రిక చిత్రాన్ని తయారు చేస్తారు. దర్శకత్వం, కథారచనలు "పుకార్" "మహల్" చిత్రాలకు నిర్మాతా రచయితగా పనిచేసిన కమాల్ అమ్రోహీగారు నిర్వహిస్తారు.

——

ఫిలిమిస్థాన్ వారిచే చారిత్రిక చిత్రాలు

—:i:—

హేమెన్ గుప్త ఫిలిమిస్థాన్ కంపెనీలో తిరిగి చేరగలదని,— బంకించంద్రునిచే వ్రాయబడిన ప్రఖ్యాతనవల "ఆనందమఠం," కొన్ని చారిత్రికనాటకాలు— సురాజుద్దౌలా, శివాజీ మొదలైన చిత్రాలనిర్మాణానికి పూనుకొంటాడని తెలుస్తూంది.

——

నిమ్మి నిజంగా కళ్ళనీళ్ళు పెట్టుకొన్నదట

—:o:—

"దీదర్" చిత్రం షూటింగ్ జరిగేటప్పుడు నిమ్మి ఒకసంతాపదృశ్యాన్ని రెండుదినాలపాటు పోషించవలసివచ్చింది. ఆమె ఎంతో స్వాభావికంగా, ఎంతో స హ జ ం గా దుఃఖించడంవల్ల డైరెక్టర్ నితిన్‌బోసు అద్భుతమైన "షాట్స్" తీయగలిగాడు. ఇంతటి మహత్తరమైన అభినయ ప్రతిభ ఏవిధంగా లభించిందని నితిన్‌బోస్ ఆశ్చర్యపోతున్నాడట. అంతా అయిన తర్వాతకూడా నిమ్మి అశ్రుధారల వుమ్మరించిందట. ఏమిటోనని బోస్ అసలు సంగతి విచారిస్తే నిమ్మి దగ్గరచుట్టం ఎవరో చచ్చిపోయినట్లు వార్త వచ్చిందని తెలిసింది. నిజంలో బోస్ చాలా అదృష్టవంతుడన్నమాట!

• • •

తూర్పు బెంగాలుశరణార్థుల సహాయార్థం ప్రదర్శనాలు

—(o)—

గత వారం, బొంబాయిలో తూర్పు బెంగాల్ శరణార్థుల సహాయార్థం జరిగిన ప్రదర్శనాలలో నర్గిస్, రాజకపూర్, మీనా, ప్రేమనాథ్, యశోధరాకట్జూ, లతామంగేష్కర్, అనిల్ బిశ్వాస్, తలత్ మహమూద్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంద్వారా వసూలైన ధనాన్ని ఆగష్టు 15 వ తేదీ శరణార్థుల సహాయనిధికి సమర్పిస్తారట.

చాలో మరి!

"ఫిలిం పరిశ్రమకు ప్రభుత్వం ధనసహాయం చేయుటం వీలుపడదు. సినిమాపరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. రాష్ట్రాలకే విడిచి పెట్టడం

—తరువాయి 11 వ పేజీలో



'జీవితం'లో అద్భుతంగా నటించాడు మన సి. యస్. ఆర్.



'జీవితం'లో వరలక్ష్మిగా తెలుగుతార అనిపించింది మన యస్. వరలక్ష్మి.

ఫిలిం విచారణసంఘానికి ఐ. సి. యస్. పుల్లారెడ్డిగారిచ్చిన బంగారుసాక్ష్యం

మద్రాసు నగరంలో ఫిలిం విచారణ సంఘానికి నిర్మాతలు, దర్శకులు, డిస్ట్రిబ్యూటర్లు, నటులు, రచయితలు. మొదలైనవారిలో ప్రసిద్ధపురుషులనేకులు తమ తమ సూచనలు చేశారు. అయితే అంతమందీ చెప్పినదంతా ఒక ఎత్తూ, మద్రాసు ప్రభుత్వ హోంశాఖా కార్యదర్శి ఓ. పుల్లారెడ్డి, ఐ.సి.యస్. గారు వక్కాణించినదొక ఎత్తూ!

ఫిలింపరిశ్రమకుసంబంధించిన ఆర్థిక అగచాట్లు చేయివుండవచ్చు. దాని నెమర్కొన్న క్లిష్టాతిక్లిష్టమైన సమస్యలు లక్షవుండవచ్చు. ఫిలింరంగంలో ఇంతవరకూ కుర్రపరచబడని కళ్మలం కొండంత వుండవచ్చు; ఆ విధమైన విషయాలెన్నివున్నా దేశమంతా, ప్రపంచమంతా నిర్వివాదంగా అంగీకరించిన ఏకైక విషయమొకటున్నది. ప్రజలలో అతిశీఘ్రకాలంలో విద్యావ్యాప్తి సాధించటానికి సినిమా ఒక్కటే మహత్తర శక్తితో కూడిన వజ్రాయుధమని ఒప్పుకోడమే అది. కానీ పుల్లారెడ్డిగారి అభిప్రాయంలో సినిమా కేవలం, వినోదానికే పనికివస్తుందట! వారు వక్కాణించిన చక్కని పలుకులివిగో.

"సినిమాలవి వినోద వు విలువ మాత్రమే వున్నది. సినిమాలద్వారా ఏలాటి విద్యకాని సాధ్యమౌతుందని నేననుకోను"

ప్రజానీకంలో విద్యావ్యాప్తి సాధించటానికి సినిమా అత్యద్భుతంగా తోడ్పటంవల్లనే కళలన్నిటిలోకి సినిమాశక్తివంతమైనదని సోవియట్ దేశస్థులీనాటికి నమ్ముతున్నారు. అందువల్లనేవారు విద్యావిజ్ఞానాల ప్రచారానికి ప్రధమ ప్రాముఖ్యమిచ్చి వినోదానికి ద్వితీయస్థానం మాత్రమే ఇస్తున్నారు. కళయొక్క విలువ తెలిసిన వాడెవ్వడుగానీ సినిమావల్ల విద్యాబోధనకు అవకాశంలేదని భావించడు. ఈనాడు మనంచూస్తున్న సినిమాలనే తార్కాణంగాతీసికొని వినోదంతప్పితే ఇందులో మరేమున్నదని, అందుచేత సినిమా సర్వస్వమూ వినోదంలో సమేనని జమకట్టే మహానీయులకు విదేశ చిత్రాలలో అమూల్యమైన వెన్నో కనువిప్పుకాగలవు.

రామచంద్రునిచే వనములపాలు చేయబడిన సీతా మహాసాధ్విని తెరమీదచూచి కన్నీరుమున్నీరుగా కంటతడిపెట్టడం ఎలా సంభవిస్తున్నది? మానవుని హృదయంలో సంచలనంతీసుకొని రాగలిగింది తెరమీది బొమ్మ మాత్రమేకదా! వనుక మనుష్యుని హృదయాన్ని స్పందించి అతనిలో విజ్ఞానతృష్ణను కలిగించగల చిత్రాలవల్ల విద్యావ్యాప్తి మటుకు ఎందుకు సాధ్యంకాదు. కానీ ఈ అంశం మీద ఇంతదూరం వాదించవలసిన అవసరమేలేదు. అనుభవపూర్వకంగా వ్యక్తపరచబడిన సత్యాన్ని పునరుద్ఘాటించడమేతప్ప నేనింకేమీ చెప్పటంలేదు. కానీ పుల్లారెడ్డిగారెందుచేత అలా వ్యాఖ్యానిం

పుట్టుకతోనే తారలా పెంపకంలో తారలా?

పుట్టుకతోనే తారలౌతారా, లేక తయారు చేయటం వల్లనే తారలౌతున్నారా అని ఇద్దరు సినిమా డైరెక్టర్లకు భావ వైరుధ్యం కలిగింది.

ఆ డైరెక్టర్లు—ఫిలిం విచారణ సంఘం ఎదుట సాక్ష్యమిచ్చిన—శ్రీ హెచ్. యం. రెడ్డి, శ్రీ యస్. సౌందరరాజన్ గారలు.

ఫిలిం విచారణ సంఘ కార్యదర్శి శ్రీ వి. శంకరన్ గారికి ఆశ్చర్యం కలిగింది.

మిస్టర్ రెడ్డి పుట్టడమే తారలుగా పుట్టాలని స్పష్టంగా ఒత్తి పలికాడు. మనం తయారు చేస్తే తారలవుతారని మిస్టర్ సౌందరరాజన్ గారులు చెప్పాడు.

మిస్టర్ శంకర్ వాడిగా సమాధానమిస్తూ అన్నాడు: 'జనన రిజిష్టరు లెక్కించి ఎందరు తారలు పుట్టారో కనుక్కుందాం'!

ఫిలిం సెన్సారుబోర్డు

—oo—

1949 వ సంవత్సరంలో సెన్సారుబోర్డు 280 చిత్రాలనుపరిశీలించింది. వీటి మొత్తం పొడవు 6,70,355 అడుగులు. చిత్రాల పరిశీలనకై 60 ప్రత్యేక సంఘాలు ఏర్పరచబడ్డాయి.

సినిమా ఆపరేటర్ల పరీక్షాధికారుల బోర్డు 15.3.1949 తేదీన పునర్నిర్మించబడింది. ఇందలి సభ్యులు రెండేళ్ళు ఆ పదవిలో ఉంటారు.

1949 లో 287 మంది ఆపరేటర్ల పరీక్షకు హాజరైనారు. వీరిలో 165 మంది ఉత్తీర్ణులైనారు. ఇంతవరకు మొత్తము మీద 1,962 మంది సర్టిఫైచేయబడ్డారు.

భూమిపై మానవుడున్నంతకాలం వృక్షాలుకాడా వుండవలె

భూసంరక్షణకు చెట్లు ప్రకృతిసిద్ధంగా లభించే వుత్తమసాధనాలు

శ్రీ ఏ బి. షెట్టి
మద్రాసు వ్యవసాయ మంత్రి



కేంద్ర ఆహార మంత్రి వృక్షరోపణకు ప్రత్యేక ప్రాముఖ్యం యిచ్చారు. ఆయన తన అధికాహారోత్పత్తి కార్యక్రమం ఎనిమిదంశాలలోను దానికి ప్రధాన స్థానం యిచ్చారు. ప్రతి సంవత్సరం ఒక వారం రోజులు ప్రత్యేకంగా మొక్కలు నాటే పనిలో దేశం నిమగ్నం కావాలని ఆయన కోరిక. దాని ప్రకారం గడచిన జూలై మొదటివారం వనమహోత్సవాపసరంగా పరిగణింపబడింది. ఇక యిది ఒక జాతీయ వార్షికోత్సవంగా నిలిచిపోతుంది. ఈ మధ్యనే సర్దార్ పటేల్ అటవిక పరిశోధన శాఖల స్నాతకోత్సవ సందర్భంలో మాట్లాడుతూ దేశ సంపదకు మూలపుట్టులైన అరణ్యాలను క్షీణదశకు తేవడం అపరాధమని చెప్పి, వ్యవసాయాభివృద్ధికి ఉన్నత దశలోనున్న అడవుల ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు. దేశ ఆర్థికంలో వృక్షాల విలువను గురించి యీ మధ్య యెంతో చెప్పబడింది. ముందు వెనుకలు లేకుండగ అరణ్యాలను పాడు చేయడం పొరపాటని దేశం గ్రహించి వీలైనచోటల్లా మొక్కలను నాటవలసిన అవసరాన్ని గుర్తించింది. వనమహోత్సవం జరుపవలెనని కేంద్రమంత్రి చేసిన విజ్ఞప్తి ప్రజల నోట క్రొత్తమాట పలికించింది.

చెట్లనుగురించి తెలుసుకోవడంలో జీవితంగడిపిన రిచ్చర్డ్ బేకర్ "గ్రీన్ గ్లోరి" అనే పుస్తకంలో ప్రపంచ అడవులను సమీక్షించాడు. ప్రపంచం ఎక్కువభాగంలో అరణ్యాలు యెట్లు నాశనం చెయ్యబడ్డవో, అందువల్ల ఎట్టి దుష్ఫలితాలు కలిగినవో అతడు యెత్తిచూపాడు. వలసవిధానాన్ని పరిశీలిస్తే యేముంది? వ్యవసాయానికి, మానవనివాసానికి అనువుగా అరణ్యాలను రూపుమాపడమే. అడవుల ధ్వంసంలో మానవుడుమాత్రే పాత్ర

వృష్టి, యీ ప్రాకచర్య ఫలితంగా ప్రాకృతిక శక్తులు అడవిపై పగతీర్చుకొన్న విధానం పై పుస్తకంలో చిత్రించబడ్డది. మానవునికీ ప్రకృతికీ, మధ్య యీ పోరాటం యెప్పుడూ జరుగుతూనే వుంది. మానవుని తెలివితక్కువ కారణంగా అడవులు క్షీణించడంవలన అన్ని దేశాలు నష్టంపొందాయి; ఆ దుష్ఫలితాలను నేటికీ అనుభవిస్తూనే వున్నవి.

యంత్రాలతో వ్యవసాయం చేయడంవల్ల అమెరికా పొందిన అభివృద్ధి

1918 నుండి యంత్రాలతో వ్యవసాయం సాగించడంవల్ల అమెరికాలో ఐదుకోట్ల యాభై లక్షల ఎకరాల భూమి అదనంగా సాగులోకివచ్చింది. 1920నుంచి నేటివరకు ట్రాక్టర్లు ఏవిధంగా పెరిగింది ఈ క్రింది సంఖ్యలు తెల్పుతాయి.

1920 లో ట్రాక్టర్ల సంఖ్య సుమారుగ		2,50,000
1945 ,,	,,	25,00,000
ప్రస్తుతం,,	,,	35,00,000

టున్నదిప్పుడు ప్రతిదేశము. ప్రపంచారణ్య సంఘం ప్రపంచ అడవుల ఛార్టర్ తయారుచేయడంలో తనకు సహాయం చేయవలెనని సంయుక్త రాజ్యసమితిని కోరింది. భూసంరక్షణకు ప్రపంచ విస్తృతమైన అరణ్యపెంపక కార్యక్రమం అవసరమై వున్నది. ప్రతిదేశమూ తన స్థాయి (స్టాండింగ్) సైనికబలాలను అరణ్య పునరుద్ధరణకై వినియోగించాలని రిచ్చర్డ్ బేకర్ సూచించాడు.



అమెరికాలో వరదలు, ధూళి తుఫానులు, ఆస్ట్రేలియాలో వర్షంలేమి, ఆఫ్రికాలో ఎడారుల పెరుగుదల, చైనాలో కరువులవంటి యీతిబాధలకు మానవుడు అజ్ఞానియై అడవులను ధ్వంసం చేయడమే కారణం. నేడు యూరోపులోని దేశాలు అడవులను శాస్త్రీయంగా పెంచుకొని దానిని మానవ కల్యాణార్థం వినియోగించుకొంటున్నవి. అడవులను జాగ్రత్తగా పెంచుకోవడమేగాక ఖాళీగా వున్న ప్రతి స్థలంలోను మొక్కలను నాటుకొం

యుద్ధాలు వృక్షసంతతిని నాశనం చేసినవి. వాటి పునరుద్ధరణకై సైనికులు పాటుపడ్డం సమంజసం.

ఒకదేశ జనాభాకు కావలసిన అవసరాలు భూక్తిగా తీరుటకై ఆదేశ వైశాల్యంలో మూడింట 20–50 వంతుల మేర అరణ్యగ్రస్తంగ వుండాలని నిపుణుల అభిప్రాయం. చిన్న రాష్ట్రంలో అడవులు అవసరమైనంత విస్తీర్ణంలో లేవు, వున్నవైనా యేప్రాంతంలో యున్నవుండాలో అక్కడ లేవు. ప్రపంచయుద్ధాలు రెండు మన అడవులను చాలభాగం పాడుచేసినవి. రెండవ ప్రపంచ యుద్ధసమయంలో యుద్ధప్రయోజనాల నిమిత్తం చెట్లు విపరీతంగా కొట్టబడినవి. ధరలు అధికం కావడంతో అధికలాభాలకాసించి ప్రైవేటు అడవుల యజమానులు దానిని పాడుచేసారు. పంటపొలాలకు, బొగ్గులకై చెట్లు విచక్షణారహితంగా నరకబడ్డవి. జమీందారీలు రద్దు చేయబడునని తెలియడంతో గత రెండేండ్లుగా యెంతో మంది రాజులు, జమీందారులు యెన్నో చెట్లను కొట్టివేశారట. అధికాహారోత్పత్తి కార్యక్రమంవలనకూడ కొంతవరకు చిన్న అడవులు (పైరులను పెంచడంకోసం వీనిలోని మొక్కలను కొట్టివేయవలెనని రావడంవల్ల) నష్టపోయినవి. అడవులనుకొట్టి ఆ ప్రదేశాలలో ఆహారపంటలను పండించబూనడం వ్యవసాయానికి అపచారం చేయడం. ఆహార, వ్యాపార పంటలు, అడవులు, పచ్చికబీళ్లు యీ వాటన్నింటికీ వుచితమైనస్థానం యివ్వాలి.

మనలో చెక్కువంది చెట్లను ప్రేమిస్తారు. కొన్ని వృక్షాలను మనవారు ఆరాధిస్తారుకూడా. ఆధ్యాత్మికదృష్టికలవారు సంకులమైన ప్రపంచం నుండి ప్రశాంతమైన అరణ్యాలకుపోయి తపస్సు చేసుకోవాలని వాంఛిస్తారు. ఇక యితర విధాల వృక్షాలు మనకుచేసే సేవ అపారం. ఒక ప్రాంతపు శీతోష్ణ పరిస్థితి ఆ వ్యవకల అరణ్యాలనుబట్టి వుంటుంది. చెట్లు మేఘాలను పరిమితరించి వర్షాన్నధికంచేస్తవి; కాబట్టి అరణ్యాల పరిసరాలలో వానలెక్కువ కురుస్తవి. ఫలాలు గింజలు, వంట చెరకు మున్నగునవి మనకెంతగా వుపయోగిస్తవో

—తరువాయి 9వ పేజీలో

మెట్టతాలూకాలకు ధాన్యం సరఫరాలు హెచ్చించవలెను

శ్రీ రావిపాటి మహానంద

నెల్లూరుజిల్లా జమీను రైతుసంఘ కార్యదర్శి రావిపాటి మహానందగారిలా వ్రాయుచున్నారు.

దర్శి, పొదిలి, కనిగిరి వగైరా మెట్టతాలూకాలన్నీ వర్షాధారంపై ఆధారపడి పంటలు పండునవి. జలాధారాల వసతులులేనందున యిచ్చట పంటలు సరిగాపండవు. ప్రతియేడు ఇతరజిల్లాల నుండి కొంతవరకుగానో, కొరతవనుగానో ధాన్యం దిగుమతిచేసుకొంటూ జీవించుచుందురు. కాని ప్రభుత్వం తమకు సహాయపడినా లేకున్నా ధాన్యం వర్తకులకు రైతులు విముఖులుగాక నోరు మెదపకుండా ధాన్యం యిస్తూవుండిరి. యుద్ధం వచ్చిన మొదటినుండి ప్రభుత్వం రేషనుడిపోలని, చీపుడిపోలని ప్రతి ముఖ్యకేంద్రంలో యేర్పరచి వాటిద్వారా కొందరికైనా బియ్యం వగైరాలు సప్లయిచేయుచుండిరి. కాని యుద్ధంతో ప్రభుత్వం పరమతిమవుటూ, లక్షలాదిసైనికులకు తిండి పెట్టుటకే బాధపడుచున్న ఆరోజుల్లో రేషనుడిపోలవంటి ప్రజాపసరాల కేసుగున్యంగా పెంచి రేషను సప్లయిచేయుచుండగా, ఏయుద్ధం లేక, ప్రశాంతపరిస్థితులుండి అన్ని డెల్టాప్రాంతాల్లో పుష్కలముండిన యీరోజుల్లో తాలూకాలలోని డిపోల యెత్తివేసి వామకనా 5, 6 డిపోలుంచి చేతామంటే చేతామంటున్నది ప్రభుత్వం.

ఉద్యోగులిభిధంగా ఆయా ప్రాంతాల పరిస్థితుల గమనించక తమ చెదరంపులద్వారా పాలన సాగిస్తూ బలవంతముగా గింజలు వసూలు చేయించడం ప్రజల్లో ఆందోళన కలిగించుచున్నది. ఒక వంక కమ్యూనిస్టు, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని అరికట్టుటకు ప్రజాసహకారం అవసరమని కాకా లూదుతూ యీ విధంగా ప్రజల దూరంచేసుకోవడం మంచిదికాదు. ఒక్కొ వర్షతాలూకా నీకు వంటే 100 కి పైగా గ్రామాలుండి. ఏపంట పార్తిగానేక యుద్ధానికిముందుకూడా కృష్ణా,

—తరువాయి 9-వ పేజీలో



విద్యావిషయంలో ఎవరికి ఎక్కువ అవకాశాలులభిస్తున్నవి?

నూటికి మూడుగురుగూడా లేని కులానికి, నూటికి 25 సీట్లు లభిస్తున్నవి

కమ్యూనల్ జి. ఓ. కు వ్యతిరేకంగా జరిగే ప్రచారం అన్యాయమని ఒక మద్రాసు ఆంగ్ల వారపత్రిక వాదన

కమ్యూనల్ జి. ఓ. పరిధిలో కాలేజీలలో సీట్లుయివ్వడం భారతరాజ్యాంగచట్టానికి విరుద్ధమని హైకోర్టు తీర్పుయిచ్చింది. అదీగాక కమ్యూనల్ జి. ఓ. వల్ల బ్రాహ్మణులు అధఃపతితులైపోతున్నారనీ పరిచారంపాగుతున్నదని, కాని అవిధంగా జరగడంలేదని, రాష్ట్రం మొత్తం జనాభాలో బ్రాహ్మణుల నూటికి 2.7 మంది మాత్రమేనని, యీనిష్పత్తిలోచూస్తే వారికి లభించే అవకాశాలు ఎక్కువగానేవున్నవని మద్రాసునుండి వెలువడు 'సంజే అడ్వర్టైజర్' పత్రిక కొన్ని అంకెలను యిచ్చింది. వాటిలో కొన్ని ముఖ్యమైనవిషయాలు యిందు యిస్తూ, వాటిపై వివరణ పాఠకులకే వదలివేయుచున్నాము.

1941 సంవత్సరంలో మద్రాసురాష్ట్ర జనాభా

	పురుషులు	స్త్రీలు	మొత్తం	నూటికిదామాపా
హిందువులు	1,72,88,774	1,74,42,556	3,47,31,330	70.4
బ్రాహ్మలు	6,44,358	6,63,642	13,08,000	2.7
బ్రాహ్మణేతరులు	1,66,44,416	1,67,78,914	3,34,23,330	7.7
హరిజనులు	40,23,098	40,45,394	80,68,492	16.3
ముస్లిములు	19,24,406	19,72,046	38,26,446	7.8
క్రిశ్చియన్లు	9,06,511	10,04,571	19,11,082	3.7
యూరోపియన్లు, ఆంగ్లోయిండియన్లు	19,074	19,668	38,787	.7
పార్శీలు	642	430	1,073	1.1
ఇతరులు	211	158	369	
జనాభా మొత్తం	3,04,428	2,99,849	6,04,277	
	2,44,95,048	2,48,11,908	4,93,06,951	

1948—49 యింటర్మీడియట్‌లో చేర్చుకోబడినవారి వివరం

పరిషత్తు, పరియేటు కాలేజీలలో కలిపి చేర్చుకోబడిన వారు	బ్రాహ్మలు	బ్రాహ్మణేతర్లు	హరిజనులు	ముస్లిములు	క్రిశ్చియనులు
	4033	5751	346	634	1419
కులాలవారి నూటికి దామాపా	33.2	47.3	2.8	5.2	11.6

1949—50 లో యింటర్మీడియట్‌లో చేర్చుకోబడినవారు

మొత్తం చేర్చుకోబడిన విద్యార్థులు	4422	6542	277	530	1846
	33.8	49.7	2.1	4.1	10.3

బి. ఏ, బి. కాం. లలో చేర్చుకోబడినవారు

		1227	57	106	442
		1.6	1.9	3.6	15.1

బి. కాం.

	48	148	410
		4.1	11.4

1948—49 లో బి. యస్.సి. (జూనియర్)

మొత్తంచేర్చుకోబడినవారు	754	522	10	41	196
నూటికి దామాపా	49.5	34.3	.7	.7	12.9

1948—50 లో బి. యస్ సి. [జూనియర్]

మొత్తంచేర్చుకోబడినవారు	837	686	5	89	177
నూటికి దామాపా	46.6	38.3	.3	4.96	9.84

1948—49 లో బి. ఏ. [ఆనర్స్]

మొత్తంచేర్చుకోబడినవారు	193	137	5	10	71
నూటికి దామాపా	46.5	32.9	1.2	2.4	17.0

1948—49 లో బి. యస్.సి [ఆనర్స్]

మొత్తంచేర్చుకోబడినవారు	59	26	...	4	18
నూటికి దామాపా	56.0	24.3	...	3.8	16.9

1948—50 లో బి. ఏ (ఆనర్స్), బి. యస్. సి [ఆనర్స్]

మొత్తంచేర్చుకోబడినవారు	318	206	5	17	110
నూటికి దామాపా	48.5	31.4	.7	3.6	16.8

1947 లో మెడికల్ కాలేజి ప్రాతినిధ్యం

	బ్రాహ్మలు	బ్రాహ్మణేతరులు	హరిజన	ముస్లిం	క్రిస్టియన్	యూరోపియన్ ఆంగ్లోఇండియన్	ఇతర్లు
ఆంధ్ర (విశాఖ)	105	181	8	17	43	2	...
గుంటూరు	12	25	...	4	9	...	...
మద్రాసు	188	326	8	69	143	43	5
ప్లాన్డ్	123	224	8	43	97	19	2
మధుర	15	11	8	8	7	2	...
మొత్తం	442	827	27	140	289	68	7
నూటికి దామాపా	24.4	45.8	1.5	7.7	16.6	2.6	4

1947 లో గవర్న్‌మెంటు యింజనీరింగుకాలేజీలు

గిండి	122	206	13	50	61	11	12
కోయంబత్తూరు	36	95	2	11	14	2	2
వాకిశాడ	28	63	3	7	4	...	...
అనంతపూరు	12	27	1	7	3	...	...
మొత్తం	198	391	19	75	82	13	14
నూటికిదామాపా	2.5	49.4	2.4	9.5	10.5	1.6	1.7

1949-50 లో ఇంజనీరింగుకాలేజి సీట్లు

	బ్రాహ్మణ	బ్రాహ్మణేతర	విశ్వకర్మలు	క్రిస్టియన్	ముస్లిం	హరిజనులు
మొత్తం	72	124	82	27	25	21
నూటికి దామాపా	20.5	35.4	23.4	7.7	7.1	5.9

పై లెక్కలను బట్టి అన్ని క్లాసులలో 1948—49 అంటే 1949—50 లో బ్రాహ్మణ విద్యార్థులకు ఎక్కువ స్థానాలు యివ్వబడినవిధని చెప్పుతూ, 1949—50 లో అన్ని క్లాసులలో మొత్తం సీట్లలో బ్రాహ్మణ విద్యార్థులకు నూటికి లభించిన దామాపా వివరించబడింది.

ఇంటర్మీడియట్	...	...	...	38.8
బి. ఏ; బి. కాం.	...	...	...	38.6
బి. యస్‌సి.	...	...	...	46.6
ఆనర్స్ —	...	...	...	48.5

పై అంకెలు గమనించిన తర్వాత ఒక ప్రత్యేక కులానికి అన్యాయం జరిగిందని, మొట్టమొదట (పత్రిక) లెక్కలోకి తీసుకోబడలేదని విమర్శించడం న్యాయంగాలేదని చెప్తూ, ఆ పత్రికలో యీ విధంగా వ్రాయబడింది. "ముఖ్యంగా తీవ్రమైన విమర్శ చెలరేగుతున్నది బ్రాహ్మణేతర కాలేజీలలో బ్రాహ్మణులను చేర్చుకొను విషయం. పై లెక్కలను పరిశీలిస్తే దాదాపు నూటికి 25 స్థానాలు బ్రాహ్మణులకు యివ్వబడినట్లు గమనించవచ్చు. ఎక్కడగాని ఏ ప్రత్యేక శాఖకూడా పేర్కొన్న దానిలో పదం స్థానాలు మూడా యివ్వబడలేదు. క్రిశ్చియన్ల విద్యా విషయంలో ముందంజవేశారన్నది అందరు ఎరిగిందే. వారి జనాభాబ్రాహ్మణులకంటే ఎక్కువ. రాష్ట్రం మొత్తం జనాభాలో 8.7 క్రిశ్చియనులైతే, బ్రాహ్మలు 2.7 మాత్రమే. కాని కాలేజీలలో వారి ప్రాతినిధ్యం మాత్రం బ్రాహ్మల కంటే తక్కువ. మెడికల్ కాలేజీలలో నూటికి 16.6 క్రిశ్చియనులైతే, బ్రాహ్మలకు 24.4 స్థానాలు, ఇంజనీరింగు కాలేజీలలో క్రిశ్చియనులకు నూటికి 10.4 స్థానాలైతే, బ్రాహ్మలకు 25 స్థానాలుదొరికాయి."

జమీందారైతు
సంవత్సరం చందా 10—0—0
అర్ధ సంవత్సర చందా 5—0—0

శిస్తు తగ్గుదల చట్టం
ఒకటి 2 అణాలు, పోస్టేజి 9 పైసలు
"జమీందారైతు" కార్యాలయము వారియందు.

నేటిపరిస్థితుల్లో రాష్ట్రపతి స్థానానికి ఆచార్య రంగాగారే తగిన వ్యక్తి — మధ్యభారత్ మాజీమంత్రి పంజాబ్‌రావు దేశముఖ్ ప్రకటన

మధ్యపరగణాల మాజీమంత్రి, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ గారు యీ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకై ప్రచార పర్వాలు తీవ్రదశలోనికి వచ్చినట్లు గోచరిస్తున్నది. కాంగ్రెస్ అగ్రనాయకుల కోర్కెలు ఇట్టివని సూచిస్తూ బహు విధములైన వదంతులు వ్యాపిస్తున్నాయి. కొత్త కొత్త పేర్లెన్నో సూచిస్తున్నారుకూడా.

అందరికీ ఏకీభావం కుదరగలుగుటకు రాజేంద్ర ప్రసాదువంటి ధీరమూర్తి మనకోసం లేకపోవుటవల్లనే ఇదంతా జరుగుతున్నదనుట నిజమే. అధ్యక్ష స్థానానికి సమర్థులైనవారు ఇంకా ఇద్దరు ముగ్గురు నాయకులున్నారు. కాని ఈ ఎన్నికలో గత సాంప్రదాయాలలో ఖచ్చితమైన తెగతెంపులు చేసికోవలసినకాలం ఆసన్నమైనదని నాభావం.

కాంగ్రెసు క్రొత్తనిబంధనావళిలో కొన్ని లోపములున్నప్పటికీ దానివల్ల కాంగ్రెసు, సామాన్య మానవునికి సన్నిహితం చేయబడింది. వయోజన వోటింగ్ విధానంవల్ల రాజ్యాంగంకూడా అట్లే



కాగలదు. అటువంటప్పుడు, ప్రజానీకంతో దగ్గర సంబంధాలున్న వ్యక్తికే కాంగ్రెసు సంస్థను నడిపించగల భారాన్ని కట్టబెట్టవలసిన తరుణం కాదా ఇది? ప్రత్యేకంగా ఏ వ్యక్తితోగానీ నాకు తగువు లేదు. ఇప్పటికే అధ్యక్షస్థానానికి ప్రతిపాదించబడిన వారిలో ఎవరికిగానీ నేను తక్కువగా గౌరవించటంకానీ, అభిమానం చూపటంకానీ లేదు. కాని కాంగ్రెసు సంస్థ మరింత అధికతరంగా ప్రజా బాహుళ్యంలోకి వ్యాపించవలెనన్నా, భవిష్యద్రాజ్యాంగం ప్రజాశ్రేయస్సుకై నిర్మింపబడవలెనన్నా, ప్రజానీకంతో ఎక్కువ సాన్నిహిత్యం కలిగి, వారి విశ్వాసాన్ని పొందగల సమర్థుని ఎన్నుకోటం అందరికీ అంగీకృతం కావాలి.

ప్రతిఒక్కరికీ వారి వారి ఇష్టాయిష్టాలు ఉండవచ్చు. కాని ప్రస్తుతంమీద ప్రస్తుత పరిస్థితులలో ఆచార్యరంగా ప్రశంసాపాత్రులైన అభ్యర్థి అని నా నమ్మిక. అతడు యువకుడు, ఉత్సాహపూరితుడు. వర్కింగ్ కమిటీలోను, కేంద్రశాసనసభలోనూ, చాలాకాలంగా వున్నారు. నాయకులందరూ, వర్కింగ్ కమిటీలోని వారందరిలోకి చిన్నవారైన రంగాకు ఈ అవకాశమిస్తే కాంగ్రెసు సంస్థకు వెనువెంటనే మేలుచేకూరగలదని నాతలంపు. అందువల్ల వీరిని అందరూ ఏకగ్రీవంగా అంగీకరిస్తారని, ఇతరఅభ్యర్థులు తమ తమ పేర్లను ఉపసంహరించుకోగలరని ఆశిస్తాను. రైతునాయకత్వంపై నాకు దృఢమైన నమ్మకం వున్నది. అట్టినాయకత్వానికి సముచితమైన సావకాశం కలిగించడంవల్ల భారతదేశం విజ్ఞతతోనూ, రాజకీయనైపుణ్యంతోనూ కర్తవ్యం నిర్వహించినట్లే కాగలదు.

—

సాధ్యాలకు శాంతి మార్గం విఫలమైనప్పటికీ, రష్యా ప్రతినిధి జేకబ్ మాలిక్ కొరియా తీర్మానాన్ని ప్రతిపాదించాడు. దాని ప్రకారం కొరియా సమస్య చర్చలో నవచైనా ప్రతినిధిని ఆహ్వానించడం, కొరియా ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు వినటం, కొరియా యుద్ధ విరమణ, వెనువెంటనే విదేశీ సైన్యాల ఉపసంహరించటం జరగాలి. ఉత్తర కొరియా ప్రతినిధిని ఆహ్వానించవలెనా? లేదా? అని తీవ్రమైన వితర్కం జరిగిన పిదప సమావేశము వాయిదాపడింది.

పర్యవసానం

భద్రతాసంఘపు చర్యలను పరిశీలిస్తే ప్రపంచశాంతి పరిరక్షణార్థం యేర్పడిన భద్రతాసంఘం, ఆ లక్ష్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని విస్పష్టం కాగలదు. శాంతిమార్గాన్ని అనుసరించుటకే ఆశయంగాగల భారతదేశం, నవచైనా సభ్యత్వాన్ని బలపరిచింది; కొరియాసమస్య శాంతియుతంగా పరిష్కారం కావలెనని కోరుతున్నది. కాని పరిస్థితుల ప్రాతికూల్యంవల్ల జరుగనున్న పర్యవసానమేమిటో, భారతప్రభుత్వ విధానంలో యెట్టిపరివర్తన రానున్నదో జాగరూకతతో గమనించడం అత్యవసరం. [9-8-50]

—

స్థిరాస్థి ఏలం

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

Nellore O. S. No. 765 of 47
E. P. No. 124 of 50

పత్తులూరు దలపతిరావు – (సాకిన) – నెల్లూరు
—వాది.

దాశిరెడ్ల రాములక్ష్మమ్మ – (సాకిన) – రాజావారి చింతలపాలెం — కందుకూరు తాలూకా
—ప్రతివాది.

ఈ క్రిందిపట్టీదాఖలా స్థిరాస్థిని 18-9-50 తేది కావలికోర్టువద్దకు ఏలంవేయబడును.

ఆస్థిపట్టీ:- నెల్లూరుజిల్లా స్ట్రీమ్, డిస్ట్రిక్టుఇలాకా కావలి సబ్‌రిజిస్ట్రరులోచేరిన రాజావారి చింతలపాలెం గ్రామంలో ప్రతివాదుల బాబతు.

(1) నెం 4 వ పట్టా కోరుమెట్ట నెం 10/2 కు తీరువజాస్తి పిచ్చుకరిచేను యె 1-7 ట్లు. [తూ] మంగళగిరి సుబ్బమ్మ భూమి [ద] చేబోలు వంద్రియ్య (పురక్) చిన్నబ్రిహ్మయ్యభూమి [ప] చేదగిరి శేషయ్య భూమికిరి [ఉ] రోడ్డు. యీ హద్దులలోని యె 1-7 ట్లు శిస్తు రు 4-9-0 లు పాటు రు 500-0-0 లు.

(2) నెం 29 వ పట్టాకోరుమెట్ట సర్వే నెం 10/2 B పిచ్చుకరిచేను యె 1-72 ట్లు శిస్తు రు 6-12-0 లు హద్దులు: [తూ] పంటకాల్వ [ద] కొత్తచెరువు కట్టక్రింద సరిహద్దు [ప] చేదగిరి శేషయ్యగారి మెట్ట భూమికిర [ఉ] చేబోలు చిన్నబ్రిహ్మయ్య వల్ల ప్రతివాది విక్రయించుకొన్నభూమి. యీ హద్దులలోని యె 1-72 ట్లు సరాసరి పాటు రు 536-0-0 లు.

(3) నెం 3 వ పట్టాకోరుమెట్ట సర్వే నెం 10/2 B పిచ్చుకరిచేను యె 1-45 ట్లు శిస్తు రు 5-8-0 లు గల భూమికిహద్దులు: [తూ] పంటకాల్వ [ద] ప్రతివాదిభూమి [ప] చేదగిరి శేషయ్యభూమికిర [ఉ] ప్రతివాది భూమి. సరాసరి పాటు రు 522-0-0 లు.

(4) నెం 4 వ పట్టాకోరుమెట్ట సర్వే నెం 10/3 పిచ్చుకరిచేను యె 0-23 ట్లు శిస్తు రు 2-6-0 లు గల భూమికిహద్దులు: [తూ] [illegible] ప్రతివాదికి విక్రయమైనభూమి [ద] చేబ్రోలు చంద్రయ్య (పురక్) చిన్నబ్రిహ్మయ్య భూమి [ప] చేదగిరి శేషయ్యభూమి [ఉ] రోడ్డు, మాముల [illegible] సరాసరి పాటు రు 80-0-0 లు.

—ఎం. వెంకటనారాయణ [illegible]
వాదివకీలు.

సంధిగమనం

జూన్ 25 తేదీ ప్రారంభమైన కొరియా యుద్ధం, అటో ఇటో తేలిపోయే స్థితికివచ్చింది. ఈవారంలో జరిగిన యుద్ధక్రమాన్ని పరికిస్తే, అమెరికా సైన్యాలకు అన్ని వైపులా అపాయంగనే కనిపిస్తుంది. తమకు ప్రకృతిసిద్ధమైన రక్షణ శ్రేణియని భావించిన నాక్టాంగ్ నదిని ఉత్తర కొరియా సేనలు దాటనే దాటినవి. దక్షిణ కొరియా రాజధాని తాయ్‌గూ పైకి రెండు దిశలనుండి కొరియను సేనలు ముట్టడులు జరుపుతున్నాయి. తాయ్‌గూకు 7 మైళ్ల దూరంలోకి వచ్చారు. తాయ్‌గూపతనకాలం ఆసన్నమైనదనవలెను. ఇక అమెరికా సేనలకు అత్యంత ప్రాణప్రదమైన పుసాన్ రేవుపైకి ఉత్తర కొరియనులు దూసుకపోతున్నారు.

ఉత్తర కొరియనులు మహోద్ధతితో జరుపుతున్న ముట్టడులను కాచుకొని పోరు సాగిస్తూనే క్రమంగా ఉపసంహరించుకొనే పద్ధతి అమెరికనులు ఇంతవరకు జయప్రదంగా అనుసరించారని 3 వ తేదీ మెకార్థర్ కార్యాలయం ప్రకటించడంలో వింతలేదు. కాని అమెరికా సైన్యాలు తిరోగమనంచేస్తున్నప్పటికీ వారు మిక్కిలి ధీరోచితంగా పోరాడుతున్నారనవలెను. 4 వ తేదీ చిన్‌సాన్ పట్టణంపైకి అమెరికన్ డెస్ట్రాయర్ నౌక 175 పౌండ్ల గుండ్లు ప్రయోగించింది. హాంసాంగ్ పై విమానదాడిజరిపి రసాయనిక కేంద్రాలయంపై బాంబులువేశారు అసంఖ్యాకులైన కొరియాప్రజలు మరణించారు. తీవ్రతరమైన నష్టం సంభవించింది. కాని అమెరికాసేనలపైకి ఉత్తర కొరియను లు ముట్టడి జరుపుతున్నారు. పుసాన్‌నగరానికికూడా ప్రమాదం ప్రాప్తమైంది. ఇట్టి పరిస్థితులలో యుద్ధపర్యవసానం ఏమి కానున్నదో ఊహించుకోడం సులభమే.

విదేశాల వైఖరి

అమెరికాలో కొరియాయుద్ధఫలితంగా ధరలు [illegible] కాశాన్ని తాకుతున్నాయి. దొంగనిల్వలు పెచ్చుపెరిగి పోతున్నాయి. ప్రజలు విపరీతంగా చికాకు పడుతున్నారు.

ఇండోనీషియా ప్రభుత్వం సుస్థిర తటస్థవైఖరి నవలంభించింది. దేశీయ సమస్యల పరిష్కారంలో నిమగ్నమవడమే ప్రధానంగా ఇండోనీషియా వారు భావిస్తున్నారు.



కొరియాలో యుద్ధ పర్యవసానం అమెరికాకు అనుకూలంగాలేదు — ఢిల్లీ పార్లమెంటులో నెహ్రూవాణి — భద్రతాసంఘంలో కొరియా యుద్ధానికి పెంచిన వాగ్యుద్ధం — ఇవీ యీ వారంలో విశేషాలు —

ఇండియా, కొరియాసమస్య శాంతియుతంగా పరిష్కారం కావలెనే మనః [illegible] వాంఛిస్తున్నది. అందుకోసం [illegible] నవచైనాకు ప్రాతినిధ్య మివ్వటం [illegible] అవసరమని కూడా ఉద్ఘాటించబడింది. పార్లమెంటులో ప్రసంగిస్తూ నెహ్రూ, ఆసియాదేశాలపట్ల పాశ్చాత్యరాజ్యాలు వహిస్తున్న వైఖరిని సునిశితంగా విమర్శించడమేగాక, కొరియా సమస్యను కొరియాప్రజలే నిర్ణయించుకోవాలని చాటిచెప్పాడు. ఇండియా విదేశవిధానం తాటస్థ్యం కాదనీ, స్వతంత్రవ్యవహారణమనీ, సర్వకాల సర్వావస్థలయందు తాటస్థ్యం వహించడమంటే, రాజకీయంగా సన్యసించడమేనని నెహ్రూ విశదీకరించాడు.

నెహ్రూ నోటినుండి వెలువడిన ఆసియావాణి బ్రిటిషు అధికారవర్గాలకు ఆగ్రహం తెప్పించింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా సమైక్యరంగాన్ని స్థాపించాలనే ప్రయత్నాన్ని ఇండియా నిరాకరించడంచేత బ్రిటిష్ అధికారవర్గాలకు నిరాశ కలిగిందట! సహజమే.

భద్రతాసంఘ తీర్మానాలను పాకిస్థాను ముస్లింలీగు సమర్థించినట్లు కరాచీనుండి ప్రకటింపబడింది.

అట్లాంటిక్ రాజ్యాలు యుద్ధ ప్రయత్నాలలో తీవ్రంగా నిమగ్నమై వున్నాయి.

భద్రతాసంఘ వైఖరి

ఇట్టి పరిస్థితులలో ప్రపంచ శాంతి పరిరక్షణకై ఏర్పడ్డ ఏకైక అంతర్జాతీయసంస్థ భద్రతాసంఘ కార్యక్రమం ఎలా సాగుతుందో చూడటం అత్యంత అవసరం.

ఏడు నెలలు భద్రతాసంఘాన్ని బహిష్కరించిన రష్యాపునః ప్రవేశంతో భద్రతాసంఘంలో పోయిన వారం మేము సూచించినట్లు కొరియా యుద్ధాన్ని మరిపించగలిగిన [illegible] తర్జన భర్జనలు చెలరేగాయి.

రష్యా ప్రతినిధి, భద్రతాసంఘపు ప్రస్తుత అధ్యక్షుడు, జాకబ్ మాలిక్ ప్రతిపాదనలో, కొమింటాంగ్ చైనా ప్రతినిధిని భద్రతాసంఘంలో నుండి ఉద్వాసన చెప్పించడానికి చేసిన కృషి 8-3 ఓట్లతో వీగిపోయింది. భారత ప్రతినిధి బి. యన్. రావు కూడా రష్యా ప్రతిపాదనను బలపరిచాడు. అటుపైన అజెండా (కార్యక్రమం) నిర్ణయంపై మూడు దినములపాటు తర్జనభర్జనలు చెలరేగాయి.

రష్యా ప్రతిపాదించిన అజెండాలో రెండు అంశములు వున్నవి. (1) నవచైనా సభ్యత్వము (2) కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం. కాని రష్యాకంటె ముందుగా అమెరికా పంపిన అజెండా ప్రకారం, ఉత్తర కొరియా దురాక్రమణ ఖండన ఒక్కటే చర్చనీయాంశము. మూడు దినముల తీవ్ర వాదప్రతివాదముల పిమ్మట అమెరికా ప్రతిపాదించిన అంశమే గెలుపొందింది. కొరియా సమస్యను శాంతి మార్గాన పరిష్కరించవలెనని రష్యా ప్రతిపాదించిన తీర్మానానికి యుగోస్లేవియా, ఈజిప్టు దేశాలు మాత్రమే ఓటు చేసాయి. మరిరెండు విచిత్ర యేమనగా, నవచైనా ప్రభుత్వాన్ని గుర్తించిన బ్రిటను కూడ ఆదేశపు సభ్యత్వానికి ప్రతికూలంగా వోటు చేయుటయే! ఈ విధంగా కొరియా సమస్యాపరి

కొల్వుమూల ఖండ్రిగ భూములమక్తాకౌలుపేలం

★

హైదరాబాదు గ్రామంలో జేంచేసియుండు శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామివారి తాలూకు కొల్వుమూల ఖండ్రిగలో చేరిన మెట్ట—మాగాణి రు +10—70 ట్లు భూములను కొమరిక వాస్తవ్యులు శ్రీ కూనాటి కోదండరామిరెడ్డి వగైరాలకు మక్తాకుయిచ్చి — మక్తా కౌలును రిజిస్టరు చేసి యిచ్చియుంటిని. అందు మీదట యిదేంలాయు వాస్తవ్యులు నూకల వాటి రామిరెడ్డిగారు తక్కువ మొత్తానికి కౌలుకు వ్రాసి యిచ్చినవని తెలియగా వేలంవేసిన యెడల దేవాలయానికి హెచ్చు మొత్తము రాగలదని వగైరా కారణాలతో యెండోమెంటుబోర్డుకు అర్జీ పెట్టెను. అందుమీదట ఎండోమెంటుబోర్డువారు పదరు కౌలును రద్దు చేయవలసినదిగా కోరిరి. కౌలుదారులు మ చిమంనవ్యలో పదరు కౌలును రద్దుచేసి భూములు నా స్వాధీనము చేసినారు.

కావున ఈ భూములకు 19—8—1950 తేది శనివారం సా॥ 4 గం॥లకు హైదరాబాదు గ్రామంలో పదరు దేవాలయమందు మక్తా కౌలు వాడే వేలం జరుపబడును. వేలము పాడదలచినవారు వేలంకు ముందు నా వలన తెలుసుకొనవచ్చును.

పాడదలచినవారు రు 2500/- లు డిపాజిట్టు చెల్లించి పాడవలయును. వేలం తెగినతో డబ్బు పూర్తిమొత్తము కట్టవలయును.

ఇంకా అవసరమైన వివరములు నావల్ల తెలిసికొనవచ్చును.

కా॥ టూరు లింగారెడ్డి.
వంశపారంపర్య ధర్మకర్త.

సూళూరుపేట తాలూకా వైనల్ యిరిగేషన్ కంట్రాక్టర్లకు

సూళూరుపేట తాలూకాలో యీ క్రింద కనబర్చిన గ్రామములలో మంచినీళ్ళ బావులు (R. W. S. Wells) త్రవ్వుటకు ఎస్టిమేట్లు శాంక్షన్ అయివున్నవి. కాని యీ బావులను టెండర్ పద్ధతిమీద కంట్రాక్టుకు శ్రీ జిల్లాకలెక్టరు గారి F. Dis. 38 of 50, 11—4—50 తేదీ ఉత్తర్వు ప్రకారం యివ్వవలసి యున్నది. కాన సదరు బావులకు టెండర్లు 17—8—50 తేది ఉదయం 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు తీసుకొనబడును. టెండర్లతోపాటు యెస్టిమేటు మొత్తముమీద 100—కి రు 5—0—0 ల వంతున డిపాజిట్టు సబ్ ట్రెజరీలో కట్టిన చలానాను జతపర్చవలయును. అట్లు లేని యెడల టెండర్లు లెక్క చేయబడవు.

ఎస్టిమేట్లు వివరములు:- టెండర్లుపెట్టు పద్ధతి 17—8—50 తేది లోగా తాలూకా ఆఫీసులో కనుగొనవచ్చును.

రావులు :	ఎస్టిమేటుమొత్తము :
మినమనమూడిభావి	రూ. 2360 లు.
వేలుకూరు	3200
మీజారు	3000
రామచంద్రగుంట	3-30
జే —వాటకండ్రిగ	3750
వెలగలపన్నూరు	3500
కుమ్మరపాళెం	2490

—డిప్టీతాసిల్దారు.

జనతారైతు

11—8—1950 శుక్రవారము

విశ్వతి నిజాహరా బహుళ త్రిదియా

తూర్పు బెంగాల్ కాందిశీక సమస్య.

తూర్పు బెంగాల్ కాందిశీకసమస్యపై మొన్న ఢిల్లీ పార్లమెంటులో తీవ్రచర్చలు, వాదోపవాదాలు జరిగాయి.

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ తీవ్రఆరోపణలు, కలకత్తా నగరానికి పండిట్ నెహ్రూ (పత్యక్షంగా) పూర్తైన పర్యాటనము చూచాము. తూర్పు బెంగాల్ హిందువుల బాధలు భారతి (పరుపానికి), వారికి తోడుగా తెలియజేశారు. వారిపట్ల వారికి సానుభూతిచూపాలసిందే. కాని ఏప్రెల్ 8 తేది ఢిల్లీ - పాకిస్థాన్ ఒడంబడిక మొదలు, వారి పరిస్థితులు అభివృద్ధి పరుచుటకు భారతప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నది. ఈ విషయంలో డాక్టర్ శ్యామప్రసాదుముఖర్జీ సూచించిన మార్గములు బాధాపరిహారమైన వారిక్షేమాలు కాపాడకంటే, అధికంచేయుటకే తోడ్పడ మిక్కిలిగా వున్నవి.

శ్యామప్రసాద్ సూచనలివి. మొదటిది: వినిమయ రద్దుచేయడం. రెండవది: లేకపోతే తూర్పు పాకిస్థానులోని మూడవవంతు భూభాగాన్ని కోరడం. మూడు: జనాభా మార్పు.

రెండవ సూచన అమలుపరచడమంటే యుద్ధానికి సిద్ధం కావలసివుంటుంది. ఇది సాధ్యమా? అభిలషణీయమా? ఇటీవల హిందూమహాసభ నాయకులలో యీ ధోరణి వ్యాపించింది. ఇది విచారణీయం. రెండవ సూచన నాయకులందరికీ ఆమోదయోగ్యమైనది కాదు. ఏమార్గం అనుసరించవలసి వుంటుందో ముఖర్జీగారు తెలిపితే బాగుంటుంది. దీని కి యుద్ధమే మార్గం. మూడవ సూచన అమలుపరచడం యిప్పుడు సాధ్యంకాదు. అభాగ్యులు, బాధ్యతను భారత ప్రభుత్వం యిప్పుడు భరించలేదు.

ఇవి తప్పితే ఒకే ఒక మార్గం వున్నది. అది నెహ్రూ—లియాఖత్ మధ్య జరిగిన ఒడంబడికను యింకను చిత్తశుద్ధితో పాకిస్థాన్ చేత అమలు పరపింప చేయుట.

ఇండో పాకిస్థాన్ ఒడంబడికవల్ల, ఏప్రెల్ ముందువున్న భయభ్రాంతి పరిస్థితులు భయతమించి. కొంత ప్రశాంత వాతావరణం కలిగించినది ప్రతి ఒక్కరూ ఒప్పుకొనే విషయమే. దాని వల్ల ఏర్పడిన్న ఆదరణ సాధ్యంగాని పూరా లతో విమర్శలు చేసినను, పై ఒడంబడిక బాగుగా అమలు జరుగుతున్నది. దీనికోవలసిన చర్యల విషయంలో భారత ప్రభుత్వానికి తోడ్పడితే, అనతి కాలంలో సత్ఫలితం కలుగగలదని మా ఆశ.

స్వాతంత్ర్యదినోత్సవం

నెల్లూరు కార్యక్రమం

15 తేది ఉదయం 5 గం. ప్రభాతభేరి. 7 గం. సర్వ ప్రార్థనలు. 8 గం. పతాకావిష్కరణము, పోలీసు పెరేడు గ్రౌండులో కలెక్టరుగారిచే జరుపబడును. తిర్నాళ పోలీసు పెరేడు. 9.10, సాయంత్రం 3 గం. ఉచిత సినిమా ప్రదర్శనలు. 6 గం. వి. ఆర్. కాలేజీ మైదానములో జిల్లాకాంగ్రెసు కమిటీ ఆధ్వర్యమున బహిరంగసభ.

నేరేడుపల్లెపైకమ్యూనిస్టుదాడి

మునిసిఫ్ హత్య: మరి అయిదుమందికి బలమైన దెబ్బలు: కర్ణం యిల్లు దోపిడి

—0—

కనిగిరితాలూకా నేరేడుపల్లెపై 9 తేది రాత్రి కొందరుమంది కమ్యూనిస్టులు, యూనిఫారములతో వచ్చి వాకిటిముందు పడుకొనివుండిన మునిసిఫ్ మాలకొండారెడ్డిని బల్లెంతో పొడిచి హత్యచేశారని, పిదప హత్యచేయబోగా యింటిలోని ఆరుగురి పిల్లలు అందరు పైన గుడ్డ విప్పి కేకవేశారు. పారిపోలు దెబ్బతీ కొట్టిన అంటవలసినారు. కమ్యూనిస్టులు గ్రామములో కర్ణంగారి యింటిని దోచినారని, కరణంయిల్లు దోపిడీ చేశారని తెలుస్తున్నది.

కనిగిరిపోలీసు నేరేడుపల్లెకు పోయివచ్చినట్లు నెల్లూరునుండి కలెక్టరు, డి. ఎస్. పి. గారలు నిన్న (10 తేది) రాత్రి నేరేడుపల్లె పొయ్యారని గ్రామంలోని పరిస్థితులను తనిఖీచేసివచ్చారని వారంతా 10 తేది ఉదయం ఆలకలపాడు కొత్త మీదవుండినారని, ఇదిపోయిన మునిసిఫ్ బిడ్డలు గుంటూరునుండి ద్వారా నిన్న నెల్లూరుకువచ్చిన ఒక వ్యక్తి చెప్పాడు.

నేరేడుపల్లె చాలాకాలంగా కమ్యూనిస్టు కేంద్రము. ఆ ప్రాంతాలకు గుంటూరుజిల్లా కమ్యూనిస్టులు వచ్చిపోతున్నారని, ప్రతివారం కొత్త వాళ్లు పోతున్నారని, ప్రభుత్వంవారికి తెలుసునని వార్తలందాయి. 2—6—50 తేది "జనతా రైతు" లో ఒక విలేకరి పంపినవార్త యీ క్రిందివిధంగా ప్రకటించబడింది.

"కనిగిరితాలూకా మారుమూలలలో చాలా కాలంగా కమ్యూనిస్టు ప్రచారం సాగిపోతున్నది. కాని పరిస్థితి రోజులనుండి అలజడి ఎక్కువైనది. నేరేడుపల్లె, పెదయగ్గపాడు, బెల్లో శంకరాపురం గ్రామము రయిం ధయ్యాలో వణకిపోతున్నారు. గుంటూరుజిల్లా నుండి కమ్యూనిస్టు గుంపులువచ్చి వేరింటాల కొండపై మకాంచేసివున్నారని, ధనవంతులను చంపడం, ఆస్తులను దోచుకోవడం జరుగుతవని వినబడుతున్నది......."

మేము ప్రకటించలేదుగాని, కనిగిరి తాలూకాలో గొరిల్లా దళాలు తయారుచేస్తున్నారని. వారికి యిలమందారెడ్డి నాయకుడని, ఈశ్వర లో దాడులు ప్రారంభంకాగలవని ప్రజలంతా వున్నవని ఆ ప్రాంతంవారు మాకు చెప్పారు. అది నిజమైనట్లుగా యిప్పుడు నమ్మవలసివస్తున్నది.

ఈ నేరేడుపల్లెకి సంబంధించి మాకు కొన్ని ధర్మసంశయాలు కలుగుతున్నాయి.

1. నేరేడుపల్లెలో కమ్యూనిస్టులున్నారని, వారిపైన చర్యతీసుకోవలసిందని ఆ మునిసిఫ్ పోలీసుకు యిదివరలో రిపోర్టు చేశాడా?
2. దానిపై పోలీసు మునిసిఫ్‌మీద ఏమి వ్రాసింది?
3. రెండు మూడు మాసాలక్రితం, యీ కమ్యూనిస్టుల వ్యవహారంలో పోస యూరులు పోలీసుతోకూడా నేరేడుపల్లె పోయినప్పుడు, పోసయూరులపై కమ్యూనిస్టులు కొర్లవ్యంజరిపింది యదార్థమేనా? అది పోలీసుకు తెలుసునా?
4. ఈ పోసయూరులను కొట్టిన విషయం మున్సిఫ్ పోలీసుకు రిపోర్టు చేశాడన్నది నిజమా? ఆ విధంగా రిపోర్టుచేసివుంటే పోలీసు ఏమి చర్య జరిపింది?
5. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా, బహిరంగంగా యింత ధైర్యంతో వ్యవహరించినందుకే ఆ మున్సిఫ్ హత్యగావింపబడ్డాడనేదికూడా నిజంగాదా?

మేము మొదటినుండి ముందుజాగ్రత్తకోసం మొత్తుకొంటున్నాము. కాని నిర్లక్ష్యంచేసినవారికి ఈనాడు చింతిస్తే ఏమిప్రయోజనం?

పంచాయితి ఎన్నికలు

(మొదటి పేజీ కొరవ)

పాగువల్లే రాజే భర్తీశ్వరాద్యున తెలుస్తున్నది. ఇక తాలూకాలవారి ఎన్నికల వివరం.

♣ ♣ ♣

నార్లాపుపేట, అక్కరూరు, పాటలి, వుదయగిరిలో ఎన్నికలులేకుండా రాజీగా పరిష్కారం చేసుకొన్నారు.

♣ ♣ ♣

గూడూరులోకూడా అటువంటి యిటువంటి రాజీచేసుకొన్నారు. తాలూకా మొత్తం 70 స్థానాలలో 38 పోటీలేకుండా వచ్చినవి. వీటిలో 27 శ్రీనివాసులరెడ్డి బృందానికి, 11 నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గ్రూపుకు వచ్చాయట. రాజీ కుదిరిన 83 స్థానాలలో చంద్రశేఖరరెడ్డి 15, శ్రీనివాసులరెడ్డి వర్గంవారు 12, అద్వైతరామకృష్ణారెడ్డి 5 పంచుకొన్నారట.

పోటీ 16 సీట్లలో, 10 వాసులరావు వర్గ నాయకరెడ్డికి. పక్షకంగా చెప్పవలసివస్తే చంద్రశేఖరరెడ్డికి, 6 గుర్లెట్లుగారిపుకు లభించాయట. గుర్లెట్లి ఎటువెళ్లినదే మెజారిటీ అవడానికి వస్తుంది. "సీటుముంచినా, పాలముంచినా నుర్లే" వని యిదివరక్లాగు గుర్లెట్లి ప్రశ్చేయ పడదనే కలవాయిటిసూరి.

♣ ♣ ♣

కోవూరుతాలూకాలోని 27 పంచాయితీలలో 108 స్థానాలకు 195 నామినేషన్లు వచ్చినవి. పొర్లరి చేతరచేకారణంతో ఒక్కనామినేషను కొట్టివేయబడింది. 62 సీట్లు పోటీలేకుండా వచ్చాయి.

ఇనమడుగు, రాజుపాళెం, పాపూరు, ఆల్లూరు ఆల్లూరుపేట, సింగపేట, బొడ్డువానిపాళెం, కుదు మెర్ల, కొత్తపల్లి, ఊటుకూరు, యెల్లాయపాళెం పంచాయితీలు ఎన్నికల నిలిచాయి. 46 స్థానాలకుగా, 112 మంది పోటీ.

ఇందులో ఎన్నికసమయాన ఇనమడుగులో రాజీ కుదిరింది. రాజుపాళెంఎన్నికలు పరం అయినతర్వాత, రాజీమాదిరిలు కన్పించగా, వాటికి అవకాశమిచ్చుటకు రాజే ఎన్నికలు నిలిపాడట.

ఆల్లూరుపేటలో మధ్యాహ్నం రెండు గూళ్ళవారిమధ్య ఘర్షణ బయలుదేరి, రాచ కృష్ణారెడ్డిగారి పక్షంవారు, ఎదటిపక్షంవారిని కొట్టడంలో రెండుగురికి, ఒకస్త్రీకి, కి మంది దెబ్బలుతగిలి, పోలీసుతోబ్బం వచ్చి రాని పర్దింపట. అప్పుడు అతర్వాత ఎన్నికలు నిలుపుదల చేయబడినవి.

పాపూరులో సాయంకాలం బాలెట్ కాగితాలన్నీ ఒకదగ్గర పెట్టివుండగా, ఎవరో ఒక

—కొరవ 7 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు

మోపూరువడ

మైసూరుపాక్, కంచిఇడ్లీ, బొంబాయిచట్నీ కలకత్తా రసగుల్లా అని ఏవియెక్కడ చేసినవిఅయినా అక్కడిపేర్లు పెట్టుకుంటుంటారు. వస్తువులురుచించినా పేర్లు రుచించక వస్తువు, పేరు రుచించేట్టు 'మోపూరువడ' అని వాడుతున్నందుకు క్షమింతురుగాక. దేశంలో చేతితో చేసే పదార్థాలే నశించిపోయినవి. అక్కడక్కడ హోటళ్లముందు చేతితో చేసిన ఫలహారములు అని బోర్డులలోనేగాని వస్తువుల్లో ఒక్కడాలేవు.

గూడూరు బస్టాండుకడ్డ లక్ష్మీనరసమ్మ హోటలలని ఒకటుండేది. ఆమె అన్ని పదార్థాలూ స్వచ్ఛమైన చేతితో చేసేది. కనుక ఉద్యోగులు, బస్ ప్రయాణీకులు, ఇతరులు. తమపనులు మానుకొనైనా ఆహానవకు ముగ్ధులయ్యేవారు. ఏదీ యిప్పుడు ఆలాటివోటలు?

నెల్లూరులో అన్ని హోటళ్లను కోరినాను చేతితో పదార్థాలు ప్రారంభించమని. ఎవ్వరూ ముందుకు రాలేదు. కోమలవిలాసువారుమాత్రం ముందుకొచ్చి చేస్తామని భ్రామకున్నందుకు ధన్యవాదాలు. వింటే 'భారతంవినవలె – తింటేవడలు తినవలె' అన్నట్టు వడలతోనే యీ చేతిపదార్థాలు ప్రారంభించదలచుకున్నారు.

మోపూరువడ (చేతితో చేసినది) 15 తేది స్వాతంత్ర్యదినోత్సవదినం సాయంత్రం 7 గంటలకు ప్రారంభించబడును. రాత్రి 10 గంటలదాక జరుగును. ఇది విజయవంతంగా జరిగిన అన్నపదార్థాలూ చేతితోనే చేయుటకు పూనుకొందురు. కావున ఎల్లరూపాల్గొని దీనిని ప్రోత్సహించి తిరుగా చేతిపదార్థాలను దేశంలో వుపక్రమించుటకు సహాయపడుదురని మాప్రార్థన

మంత్రుల రాక

20 తేది నాడు పెన్నానదిబ్రిడ్జి నిర్మాణ లాంఛన ప్రారంభోత్సవం మంత్రి భక్తవత్సలం గారిచే జరుపబడును. శ్రీ గోపాలరెడ్డిగారు కూడ ఆ దినం వస్తారు. మా బ్రిడ్జికి కారకులైన, కృషికులైన, శ్రద్ధాళువులైన పై మంత్రులిరువురికి మా అభివాదములు.

మరొకసూచన:– ఈ కృషికి ప్రధానపాత్రులు గోపాలరెడ్డిగారు. కావున యీ బ్రిడ్జి పేరు "గోపాలసేతువు" అని పెట్టవలసినదిగా యిదివరకు శ్రీ యం. యస్. నరసింహారావుగారు పత్రికలో వ్రాసియున్నారు. ఇప్పుడు యితరులు కొందరు అర్జీలు పెట్టినట్టు కూడ తెలుస్తున్నది. ఏ మాత్రము ఉపకరించని వెంకటగిరిరాజాగారి పేరును మద్రాసు బ్రిడ్జికి పెట్టగా, రామచంద్రారెడ్డిగారి పేరును స్వర్ణముఖికి పెట్టగా—యీ పెన్నారు బ్రిడ్జికి కొండంత కృషికి కారకుడైన గోపాలరెడ్డిగారి పేరును పెట్టడ మవసరము-సముచితమని వేరుగా చెప్పవలయునా?

నెల్లూరు విద్యుత్కంపెనీ

థర్మల్ స్టేషన్ వచ్చేనెలలో నెల్లూరుకు విద్యుత్ సరఫరాచేయనుండడం సంతోషం కాని మధ్య యీ దశలో నెల్లూరు పవర్ అండ్ లైటు లిమిటెడ్ ఎందుకు? నెల్లూరును చీకటి కోనను చేసివేసింకే యోగం పెనీ! దీన్ని ప్రభుత్వం తీసికొమ్మని మొన్న మునిసిపాలిటీకూడ తీర్మానించింది. మొన్న మంత్రి గోపాలురెడ్డిగారితో కూడ యీ విషయాన్ని నివేదించగా యింతకంటే అధ్వాన్నంగావుంటే కంపెనీలను తీసికొంటున్నామని, ఆ వరుసలో యిదీకూడ తీసికొంటామని చెప్పారు. కాని యింతకంటే అధ్వాన్నంగా వుండేది ప్రపంచంలో లేదని మావాదన. అంటే నెల్లూరు 75 వేల పౌరుల వాదనన్నమాట. ఈవిషయమై నెల్లూరు పౌరుల పక్షమున ఒకరాయబారం, రాదలచుకొన్నాము. అవకాశమిత్యమని అడిగితే అదిభక్తవత్సలంగారిరాక.20 తేది వారువస్తున్నారు కాబట్టి వారినిచూడండి అనిచెప్పినారు.

కావున నెల్లూరు పౌరులు యీ విషయాన్ని గూర్చి భక్తవత్సలం గారివద్దకు (నెల్లూరు మకాంలో) రాయబారం వెడలదలచుకొనటే యని మాసలహా.

పంచాయితి ఎన్నికలు

(వ పేజీ కొరవ)

వ్యక్తిత్వం లాంటివాని పటాగర్తి పాయ్యాడట. ఈ పంచాయితీకి సంబంధించి తలమంచికేంద్రంలో ఎన్నికలు సక్రమంగా జరిగిపోయ్యాయి.

కొరవపంచాయితీ ఎన్నికలవివరాలు, వారి వారికొచ్చిన ఓట్లతోకూడా యీ దిగువయిస్తున్నాము.

యల్లాయపాళెం [3 స్థానాలు]

ఇసనాకల లక్ష్మీనరసారెడ్డి	262
భూండ్ల ఆదెపరెడ్డి	253
మేడా పట్టాభిరామరెడ్డి	254
కడింపాటి వెంకయ్య	159
జంపాల వీరరాఘవయ్య	159

మొదటిముగ్గురు ఎన్నుకోబడ్డారు.

ఊటుకూరు [1 స్థానం]

దేవరపల్లి శేషయ్య	164
తలమంచి శంకరయ్య	157
బెజవాడ పీరారెడ్డి	152
కొప్పోలు దశరథరామయ్య	139

బిరుదవోలు రామచంద్రారెడ్డి	33
భువ్వలపల్లి రమణారెడ్డి	34

మొదటివిద్దరు ఎన్నుకోబడ్డారు.

తరుణవాయి [6 స్థానాలు]

అనపల్లి వెంకటసుబ్బారెడ్డి	332
పొన్నబోలు నారయ్య	332
చిలకల రామిరెడ్డి	311
లగుతోటి వెంకయ్య	811
గాజుగపెంట పిచ్చయ్య	327
కకేటి బాలకోటయ్య	327
రాచగుండ్ల పుల్లయ్య	38
సిద్ది వెంకయ్య	36
అములూరు వెంకటసుబ్బయ్య	36
నర్రా చెంచురామిరెడ్డి	38

మొదటి ఆరుగురు ఎన్నుకోబడిరి.

బొడ్డువానిపాళెం [3 స్థానాలు]

కుమ్మల చెంచురామానారాయుడు	194
అల్లారెడ్డి సుందరరామిరెడ్డి	191
కడియారం కొండప్ప	170
అన్నం శ్రీరాములు	151
నాపా సుబ్బరామనాయుడు	17
బెల్లంకొండ సోమయ్య	8
పట్నం రామకృష్ణయ్య	8

మొదటి ముగ్గురు ఎన్నికయ్యారు.

సింగపేట (3 స్థానాలు)

పనిశెట్టి కృష్ణయ్య	238
కొండూరు వెంకట్రామిరెడ్డి	221
ఇండ్ల శేషయ్య	217
మఘం ఆదినారాయణయ్య	} మధ్యలో పేరు ఉపసంహరించుకొనిపోయారట
మద్దిబోయిన రమణయ్య	
బేగళ్లాడి సీతారామరెడ్డి	
సోమిశెట్టి ఆదిశేషయ్య	

మొదటి ముగ్గురు గెల్చారు.

కొత్తవంగల్లు (3 స్థానాలు)

చక్కా బలరామయ్య	283
పగడాల రామయ్య	283
చక్కా నర్సయ్య	283
మురహరిశెట్టి కృష్ణయ్య	} ఒక్క ఓటు కూడా రాలేదు
పచ్చారామయ్య, పసుపులేటి వెంకటాద్రియయ్య	

పై ముగ్గురు గెల్చారు.

అల్లూరు (ఏ) (5 స్థానాలు)

అబ్దుల్ రహీంఖాన్	338
కాటంరెడ్డి సీతారెడ్డి	835
దేవూరు చినవెంకటసుబ్బయ్య	318
పాలంరెడ్డి సుబ్బరామరెడ్డి	315
యారబోలు వేణుగోపాలరెడ్డి	315
షరీఫ్ సాహెబ్ ఖాన్	14
కగ్గుల వీరరాఘవయ్య	60
నాగులపాటి వెంకారెడ్డి	81
కుమపాటి శేషారెడ్డి	...
నలగట్ల వెంకారెడ్డి	...
నలగట్ల చంద్రారెడ్డి	...
నిడిమునిలి రామిరెడ్డి	...
నలగట్ల వెంకురెడ్డి	...
చిట్టమూరు సుందరరామిరెడ్డి	...

మొదటి అయిదుగురు గెలుపొందిరి.

రాజుపాళెం, అల్లూరుపేట రాజీసంప్రదింపులు జరుగుతున్నాయి.

*** *** ***

కావలి ఎన్నికలనునిలుపుదలచేస్తూ యింజక్షన్ వుత్తర్వు యివ్వబడిందిగా చీమకుర్తి రాఘవరెడ్డి, కేతిరెడ్డి శంకరరెడ్డిగారలు కావలి డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో పిటిషన్ పెట్టగా, స్టే ఆర్డరివ్వబడింది. ఎన్నికలు నిల్చిపోయ్యాయి.

*** *** ***

కందుకూరుకూడా రాజీ పరిష్కారానికి మంచి మార్గంలోనే యిరుపార్టీలు నెల్లూరు చేరువున్నారనివార్త.

*** *** ***

వినిగిరికూడా మున్సిపాలిటీ పాలు రాజీగా పరిష్కారమైవుంటుందని జిల్లా కాంగ్రెస్ వర్గాల వూహ. వివరాలు యింకనూ తెలియలేదు.

*** *** ***

కావలి, రాపూరు తాలూకాలకు తాజే రిటర్నింగ్ ఆఫీసరుగావుండి ఎన్నికలు జరిపిస్తానని రాజే, విజయవాడలో వున్న వారి నాయకుడు మహాశక్తేమ ఫోనులోఅడుగగా 'సరే' అన్నారట.

*** *** ***

పాటిల్ తీర్పునుసరించి జరిగిన ఈ కాంగ్రెస్ పంచాయితీఎన్నికలలో సెన్నిహోక్కా, స్లాస్ట్ సంఘ, జస్టిస్ అభిప్రాయాలుగల మనుష్యులు కమ్యూనిస్టు అభిమాన వ్యక్తులు; నానారాజకీయ గోత్రీయులు కాంగ్రెస్ వాదులుగా ముద్రవేయబడ్డారు.

కాంగ్రెస్ పంచాయితీదారుగా వుండదలచుకొన్నవారు కనీసం ఖద్దరుధారిగా వుండాలనేది ఒక పరిధానమైనమరదు. కాని పాటిల్ వచ్చిన నామినేషనంతా తీసుకోమనడం అసలు కాంగ్రెస్ సిద్ధాంతాలకు, కాంగ్రెస్ కార్యవర్గనిర్ణయానికి కూడా ప్రత్యక్ష విరోధంగావుంది. అసలు కాంగ్రెస్ ప్రాథమిక సూత్రాలనే వమ్ముచేస్తున్న పాటిల్ తీర్పు విమర్శనీయం. కాంగ్రెస్ కార్యవర్గం యీవిషయంలో తగిన విచారణ జరుపవలసి వుంటుంది.

వచ్చేవారానికి పి. సి. సి. ఎన్నికల సంబంధం వినిపిస్తాము.

—మా పంచాయితీ ఎన్నికల విలేకరి.

కమ్యూనిస్టుల విడుదల

కమ్యూనిస్టులు కుమారస్వామి, అల్లంపాటి రామచంద్రారెడ్డిగారలు, 1 తేదీ విడుదలైనారు. కుమారస్వామి మాత్రం రాజకీయాలలో ప్రవేశించరాదు కేవలం వ్యవసాయదారుగా [illegible] పరిశీలకంగా నడుచుకుంటానంటారు.

అంటుంటారు — వింటుంటాము

—చిత్రగుప్తుడు.

నాసిక్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికవిషయం యింకా తేలలేదు. మొన్న వర్కింగ్ కమిటీ సమావేశాలకు సర్దార్ పటేల్ రానందువల్ల ఈప్రశ్న నిలవలోవున్నది.

ఈ విషయంలో సర్దార్ పటేలుకు, పండిట్ నెహ్రూకు భేదాభిప్రాయాలున్నట్టు ఢిల్లీ విలేఖరి అంటున్నాడు. శంకరరావుదేవుకు బలం తక్కువ వున్నట్టున్నది. టాండన్ పోటీచేసినట్టయితే రంగాకి బహుశ వదలుతో వచ్చును. నెహ్రూగారు తానుండడానికి ఒప్పుకోవడం లేదట. గతవారంలో రాజాజీపేరువున్నట్టు తెలిసాము. రాజాజీకూడ ఒప్పుకోలేదని తెలుస్తున్నది. పోతే యిక కృపలానీ టాండన్ మధ్యనే పోటీవుంటుందేమో. సర్దార్ టాండన్ ను సపోర్టుచేస్తున్నాడని. నెహ్రూ దానికి వ్యతిరేకుడని తెలుస్తున్నది. కృపలానివిషయంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గానికందరికీ వ్యతిరేక అభిప్రాయమే. నగాక చివరకు టాండన్ పక్కనే మొగ్గతేలుతుందాకి చూస్తాం.

... ...

దీనితో ఆంధ్రరంగంలో కొంత మార్పురావచ్చు. శంకరరావుదేవు కాంగ్రెసు ప్రెసిడెంటు అయ్యేట్టయితే ప్రధాన కార్యదర్శిత్వము శ్రీ వెంకట్రావుగారికి కొస్తుందేమోఅని ఊహ వుండేది. ఇప్పుడది తప్పబడిపోయింది. ఇక ఆంధ్రరంగంలో రంగా, శ్రీ వెంకట్రావుగార్లమధ్య పోటీ వుండవచ్చునవేవూహా ప్రబలమవుతున్నది.

రేపటి ఎలెక్షనులలో కాంగ్రెసుమీద ధ్వజమెత్తడానికి చాలాపార్టీలు తయారవుతున్నవి. కావున కాంగ్రెసుపక్షం బలపడకపోతే పూర్తిగా దెబ్బతింటుంది. కావున ఏవిధంగానైనా రేపటి ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికవిషయంలో రెండు ముఖాలు ఏకం కాకపోతే మొత్తం కాంగ్రెసు దెబ్బతింటుంది. అప్పుడు ఈ రెండు పక్షాలకు దెబ్బే. కావున రంగాగారును, వెంకట్రావుగారును మాట్లాడుకొని ముందు కార్యక్రమానికి వుపక్రమించడం బాగుంటుంది. ఇప్పటి వరకు యీ రెండుముఖాలనూ కలపడానికి సమర్థుడైనవ్యక్తి దొరకలేదు. ఇప్పుడైనా ఇరుపక్షాలను కలపగలవ్యక్తికి మనం ముందు [illegible]న్నది. వెంకట్రావుగారిమీద వ్యతిరేకవారు మోపిన నిందలుంటే వుండునుగాక, వాటితో మాకు అవసరంలేదు. యుక్తియుక్తంగా, లౌకికంగా వ్యవహరించగల సమర్థుడైన ఏకవ్యక్తి. కావున వెంకట్రావుగారే యీ కార్యానికి పూనుకొని కృషిచేస్తే ఆంధ్రదేశానికి శాశ్వత కీర్తిప్రతిష్టలు నిలుస్తవి, దేశం బాగుపడుతుంది. స్వార్థ కాంక్షలు చంపుకున్న పుడే యీరాజీ సాధ్యమౌతుంది. ఇరుపక్షాలు పరస్పరం ఒకడుగు ముందుకువేసినప్పుడే యిది సాధ్యం. ఓరి పిచ్చిభగవంతుడా! నీవల్ల సాధ్యమైతే నీవేయినా కొంత కలపవయ్యా!

ఈవిధంగా పలువురు

అంటుంటారు -

—వింటుంటాము

జమీన్‌దారీ రద్దుచట్టము

(శిస్తు తగ్గింపుచట్టంతో కలిపి)

వ్యాఖ్యాత

శ్రీ ఆర్. వెంకటసుబ్బరావుగారు

[మద్రాసు హైకోర్టువకీలు]

వెల రూ॥ 1—0—0

పోస్టుఖర్చు ప్రత్యేకం

కావలెను :

జమీన్ రైతు — నెల్లూరు.

* * *

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసుఆఫీసు,

విజయవాడ.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

I. A. 939 of 49 O. S. 475 45

యలకరం కోదండరామయ్యవగైరా —వాద్లు.

వేమారెడ్డి రామరాఘవరెడ్డివగైరా—ప్రతివాద్లు.

యీ నెంబరు 7, 8, 9 ప్రతివాదులగు వేమారెడ్డి బాలమ్మ, వల్లపరెడ్డి జానికమ్మ, బుర్లా కోనమ్మ గార్లకు యిందువలన తెలియచేయడ మేమనగా:-

యీ నెంబరు డిక్రి షెడ్యూలు దాఖలా ఆస్తి మధ్యస్థాయిదాలు నిర్ణయించి సదరు మొత్తమునకు ఫైనల్ డిక్రి యిప్పించమనికోరి వాదులు పిటీషన్ దాఖలుచేసుకొనియున్నారు. గనుక సదరుపిటీషనుపై మీకుగల ఆక్షేపణలు స్వయముగాగాని - ప్లీడరు ద్వారాగాగాని 16–8–50 తేది వాయిదావాడు కోర్టుకుహాజరై తెలుపుకొనియెడల మీపరోక్షంన సదరుపిటీషన్ విమర్శించి తీర్మానించబడునని ఖండితముగా తెలుసుకోవలెను.

—చిప్పగిరిల సత్యనారాయణ—వాదులఅడ్వకేటు.

తెనుకు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 266 of 50.

బండి వెంకట్రామయ్యవగైరా —వాద్లు.

కాకర్ల చిట్టెమ్మవగైరా —ప్రతివాద్లు.

యీ నెంబరులో వాదులు 2-వ ప్రతివాదిన్ని అత్తిలి గ్రామ కాపురస్తుడున్ను అయిన కాకర్ల కలికిమూర్తియొక్క Gennine Creditors అందరికొరకున యీ నెంబరు దావా దాఖలు చేసు కొనుటలో ఎవరికైనను ఏమైన ఆక్షేపణలువున్న యెడల యీనెంబరుగావా పిటీషన్ వాయిదా 20–9–50 తేదివగాని, లోపుగాగాని పై కోర్టుకు తెలియచేసుకోవలెను.

—కె. వెంకటేశ్వర్లు—వాద్లువకీలు.

For Sale

(1) H. D. 3 Crosseby Engine 10 H. P.

(2) Kirlaskar Engiue 6 H. P.

IN GOOD ORDER

PLEASE CONTACT :

K. Venkatarami Reddy

C/o K. M. K. Reddy,

Mica Exporter,

(*near Saraswathi Talkies*)

GUDUR

యోగ రత్నాకరము

ఆయుర్వేద్యోగములు సోదహరించిన చదవదగినది వెలకట్ట - ద్వితీయముద్రణము రు 13/- ఇ ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

దండువారిపేట—నెల్లూరు.

★ ముఖ్యవార్తలు ★

టాండన్ రాజీనామా

యు. పి. శాసనసభాధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, ఆ పదవికి రాజీనామా యిచ్చారు. రాష్ట్రపతి ఎన్నికకు దీనికి సంబంధం లేదట. యు. పి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవినికూడా టాండన్‌గారే నిర్వహిస్తున్నారు.

* * *

పార్లమెంటు సభ్యులుగా శ్రీ కళా, రాజాజీలు ఎన్నిక

ఢిల్లీ పార్లమెంటుకు మద్రాసు శాసనసభ నుండి శ్రీ కళా వెంకటారావు, శ్రీ రాజగోపాలాచారిగారలు ఎన్నుకోబడినారు.

* * *

బొంబయి కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై పోలీసుదాడి

బొంబయిలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంపై బొంబయి పోలీసు 8 తేది దాడి చేసి 'పార్టీ నిర్మాణసూత్రాలు' అను నిషేధింపబడ్డ పుస్తకం ప్రతులను స్వాధీనంచేసుకొన్నారట.

* * *

ధాకీస్తాన్ ఉదారత

ఇండియాలో వరదలకుగురైయి, ఆహారసంక్షోభంతో అలమటిస్తున్న ప్రజల సహాయానికి బర్మా ప్రధాని అయాచితంగా విచ్చేటున్న బియ్యాన్ని విరాళంగా పంపుతున్నారు. ఇరుగు పొరుగు మంచికావాలసేది యిందుకే! బర్మా ప్రధానికి పండిట్ నెహ్రూ కృతజ్ఞత తెల్పుతూ, మన స్నేహసంబంధం దృఢతరమగుటకు యిది మరింత తోడ్పడగలదని తెలియజేశారు.

* * *

లంచం ఇవ్వబోగా అరెస్టు

తనయింట్లో కుళాయి పెడితే 200 రూ.లంచం యిస్తానని మునిసిపల్ కమీషనరుకు ఆశచూపినాడనే నేరంపై, ఏలూరువస్త్రకుడు సింహాద్రికృష్ణారావుగారిని పోలీసు అరెస్టుచేసిందట.

* * *

విద్యార్థుల జన్మదిన తేదులలో మార్పు

స్కూలుఫైనల్ విద్యార్థులు తమ జన్మతేదీ మార్పుచేయించ నుద్దేశిస్తే, తగిన కారణాలతో 5 వ ఫారంలోనే దరఖాస్తు పెట్టుకోవాలని, చదువుముగించిన తర్వాత మార్పు చేయదలమకొంటే, సివిల్ కోర్టులద్వారా, తమ స్వంత ఖర్చుతో, కోరవలెనని ప్రభుత్వం ప్రకటించింది.

* * *

కమ్యూనిస్టుముప్పు

[illegible]యాలో నెహ్రూ ప్రభుత్వాన్ని, బర్మాలో థాకిన్‌నూ ప్రభుత్వాన్ని, ఇండోనేషియాలో సోకర్నో ప్రభుత్వాన్ని కూలదోయుటకు కమ్యూనిస్టులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఆగ్నేయాసియాలో బ్రిటిష్ హైకమీషనర్ మాల్కొంమెక్డొనాల్డ్ ప్రకటించాడు. వారిప్రయత్నం ప్రత్యక్షంగా చూస్తున్నాముగదా, క్రొత్తగా చెప్పేదేముంది!

* * *

'కంచే చేనును మేసింది'

నాసిక్‌లో, కరెన్సీనోట్లు అచ్చుఅయ్యే ప్రెస్‌లో 234 పదిరూపాయల టావులు దొంగతనం పోయ్యాయి. ఒక్కొక టావులో 40 పదిరూపాయలనోట్లు వుంటాయి. అప్పటికి మొత్తం 93 వేల ఆరువందల రూపాయల విలువగల నోట్లుపోయ్యాయి. ఇప్పటికి 159 టావులు పట్టుబడ్డాయి. వీటితోకూడా నోట్లపై నెంబర్లువేసే మిషన్ కూడా పోయిందట.

* * *

ఆయుధపునరుద్ధారణ ప్రణాళిక

అమెరికా డాలర్ సహాయం పంపకలకు నమ్మకంతో, బ్రిటిష్ ప్రభుత్వం "ఆయుధపునరుద్ధరణ ప్రణాళిక"ను ప్రకటించింది. దీనివలన సరించి బ్రిటిష్ దేశపు జాతీయ ఆదాయంనుంచి, ఇదివరలో మాటికి 8 వంతులు ఖర్చు పెట్టేది, ఇప్పుడు పదివంతులు ఖర్చుపెట్టడానికి అవకాశం చేర్పరచబడింది. దీనికి 340 కోట్ల పౌనులు ఖర్చు చేస్తారు. వచ్చేమూడుసంవత్సరాలలో ప్రణాళిక అమలులోకి వస్తుంది. దానిఫలితంగా ఇందుమించు బ్రిటనులో యుద్ధకాలపు ఆర్థికవ్యవస్థను ఏర్పర్చడమే వై ప్రణాళికకు అవసరమైనంత ఆర్థిక, పారిశ్రామిక సహాయం చేయగలమని అమెరికా హామీఇచ్చింది. దీనిపట్ల టూరిమన్ ప్రభృతులు సంతోషం వెలిబుచ్చారటకూడా!

* * *

ఆయుధపునరుద్ధారణకే అగ్రస్థానం

హేగ్ నగరంలో జరిగిన పడమటి యిరోపా రాజ్యాల (బ్రిటను, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ) విదేశమంత్రుల సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితిపై, ముఖ్యంగా దూరప్రాచ్య పరిస్థితిపై చర్చించారు. తమ రాజ్యాల రక్షణకై వేగంగా సన్నాహాలు జరగటంలేదని, ఆర్థిక పునరుద్ధరణ, సైనికసన్నాహ కార్యక్రమాలలో ఆయుధపునరుద్ధారణ కార్యక్రమానికే అగ్రస్థానమివ్వాలని నిశ్చయించారు.

* * *

"చతుస్సూత్రి కార్యక్రమం నామమాత్రమే"

వెనుకబడిన దేశాల అభివృద్ధికై ట్రూమన్ తలపెట్టిన చతుస్సూత్రి కార్యక్రమం కేవలం నామమాత్రమే చేయబడినందున దానివల్ల విశేష ప్రయోజనం కలుగబోదని భారత ప్రభుత్వం భావించినట్లు పార్లమెంటుసమావేశంలో నెహ్రూ ప్రకటించాడు.

* * *

ఆహార కొరతనివారణ

చెన్నరాష్ట్రంలో బియ్యపుకొరతను నివారించటానికై లక్షా వలవైవేల టన్నుల గోధుమలు, లక్ష టన్నుల ఎజ్జొన్నలను కేంద్రప్రభుత్వం పంపనున్నదని మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖా కార్యదర్శిగారు తెలిపారు. పాకిస్థానునుంచి పప్పు దిగుమతిచేసుకోవడంలోవున్న కంట్రోల్ నిబంధనలుకూడా తొలగింపబడ్డాయి. పాకిస్థానునుంచి పప్పు దిగుమతిచేసికొని స్వేచ్ఛగా ఏధరలకైనా అమ్ముకోవచ్చు.

* * *

మునిసిపల్ ఎన్నికలు

మద్రాసురాష్ట్ర మునిసిపల్ ఎన్నికలు జరగాలని వోటర్లజాబితాలు సిద్ధమయ్యేవరకు వాయిదా వేయబడ్డాయి.

* * *

కాశ్మీరు భూసంస్కరణలు

కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా, ఉప ప్రధానమంత్రి గులాం మహమ్మద్, రెవిన్యూ మంత్రి ఎం. ఏ. బేగ్, ఆర్థికమంత్రి డోగ్రా, కాశ్మీర్ ప్రభుత్వ రాజ్యాంగ సలహాదారుడు, యం. ఏ. సాహ్నీలు 7 తేది న్యూఢిల్లీకివచ్చారు. భూస్వామ్య సంస్కరణలగూర్చి - ముఖ్యంగా నష్టపరిహార సమస్యనుగూర్చి చర్చిస్తారట.

ప్రకటన

★

కావలితాలూకా గ్రామ్యగ్రామ పంచాయతీ బోర్డుస్కూలు [కమ్మవారిపాలెం]లో యిద్దరు టీచర్లు కావలయును. హయ్యరు—లేక—సెకండరీ ట్రైనింగు పరీక్షలో ఉత్తీర్ణులైనవారు అర్జీలను పెట్టుకోవచ్చును.

—వి. వరదారెడ్డి, ప్రెసిడెంటు.

నోటీసు

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 92 of 50.

యిమ్మడిశెట్టి నాగరత్నం —వాది.

కోనాకంచి వెంకటేశ్వర్లువగైరా —ప్రతివాద్లు.

యీ నెంబరువాది ప్రతివాద్లపైన 434–10–0 లకు దావాచేసి ప్రతివాదులకు నోటీసులుపంపగా సదరు నోటీసులు తీసుకోనక, విచారించుటకాలము జరుపుచున్నారు. 24–8–50 తేది వాయిదాకు 11 గం॥కు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణ తెల్పుకోవలెను.

—మంత్రివాది చినవేమయ్యపంతులు, వాదివకీలు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 461 of 49 S. C. 286 of 49

మానిరెడ్డి నరసింహారెడ్డి —డిక్రీహోల్డరు.

గుడిశ నాగిరెడ్డివగైరా —ప్రతివాద్లు.

వేలం యిస్తిహారు:- పై నెంబర్ను ప్రతివాద్ల తాలూకు చంద్రగిరి తా॥ పులిచర్లపాళ్యంయిలాకా నె 14 రు రామిరెడ్డిగారిపల్లె గ్రామం కాకులాకెట్టుపల్లె పైమాషి నె 48 రు పట్టాదారు గుడిశ నాగిరెడ్డిపేర పట్టాకాలడి ప్రతివాద్ల స్వాధీనానుభవములో యుండు యిం-వాంవృంజ సైమాషి 33 నెంబరు పైకి రూ 0–1–0 తిర్వ 0–5–10 కలదియున్నూ ఇందులో కట్టియుండు భూరికొట్టములు రెండు ఎగకొట్టం 1½ అంగము, దిగకొట్టం 1 అంగము ఇందుకు సంబంధించిన ఖాళీజాగా, చింతచెట్టులో ⅓ భాగం, పదకొట్టములు అడుగుస్థలం, సైకప్పు తలుపులు, ద్వారబంధనములుసహా. యీకోర్టులో 14–8–1950 తేది పగలు 10 గం॥కు వేలము వేయబడును.

—ఆర్. శ్రీనివాసరావు, వాదిఅడ్వకేటు.

Chittoor District Munsiff's Court.

E. P. 251 of 49 S. C. 250 of 47

N. Munemma —Ex-Petitioner.

Gandla Vegappa Chetty —J D.

Take notice that the following properties will be sold in court auction on 14-8-50 in the above E. P., at the court house.

(1) House in Pakala Village, Chandragiri Taluk. West of Vanka, north of Gantla Kullappa Chetty's house, south of the same house and east of street. Union No. 60 Three ankanams house. Value Rs. 50/- (2) S. No. 2392/4 1 acre 68 cents in Pakala village ⅓ share therein Value Rs. 60/-

—P. S. Ramachandran,
Advocate for Ex-petitioner.

సంపాదకీయ లేఖలు

[పాఠకులకు అభిరుచిగల్గిన ఏవిషయమైనా యీశీర్షికక్రింద చర్చించుకోవచ్చు. కాని లేఖలు క్లుప్తంగా, విషయ ప్రాధాన్యంగా వుండవలెను. —సం. జ, రై.]

★

రెంటుకంట్రోలు సవరణ చట్టము: నెల్లూరు పుర వాసుల కర్తవ్యము

ఈ పట్టణంలో ఎంతోమంది విద్యాధికులు, ప్రముఖులు వుండికూడా, ఒక పౌరసభ ఏర్పాటుచేసి, మద్రాసు రెంటు కంట్రోలు చట్టము, దాని సవరణబిల్లులనుగూర్చి ప్రజలకు తెలియచెప్పి చర్చించకుండుట శోచనీయము. ఆర్థికమాంద్యం కంట్రోలుచేయనుద్దేశించిన యీ చట్టము, యిల్లు యజమానుల హక్కులనుగూడా వమ్ము చేస్తున్నది. దీనివిషయంలో వారివారికున్న సాధక బాధకాలు, ఆక్షేపణలు తెలుపుకొనుటకు ఒక యిల్లు యజమానుల సంఘంగాని, బాడుగదారుల సంఘంగాని వుండివుంటే ఎంతోబాగుండేది. శ్రీ అన్నదేవుల రామచంద్రారెడ్డిగారి ధర్మమువల్ల స్థాపింపబడ్డ రేటుపేయర్సు అసోసియేషనుకూడా చలనంలేకుండావున్నది. సవరణబిల్లు గజెట్‌లో ప్రకటించబడింది. శాసనసభ యీ సమావేశంలోనే చర్చకురావచ్చును. ఇంతకుముందు యిట్టి సవరణలను ప్రభుత్వం ప్రయత్నించినపుడు ఇంటి యజమానులతరఫున ఒక మహజరు ప్రభుత్వమునకు పంపి దాని ప్రతిని శాసనసభ్యులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య జనాబ్ అన్వారిగారలకు అందచేసివున్నాము. ఈ రికార్డంతా నావద్ద వున్నది.

ఇప్పటికైనా ఎవరో ఒకరుపూనుకొని, ఇంటి యజమానుల, బాడుగదార్ల సంయుక్తసమావేశము ఏర్పాటుచేసి, యీ విషయమై చర్చించి, ప్రభుత్వానికి మన ఆక్షేపణలు తెల్పుకోవలెను.

—దుర్వారామయ్య బి. ఏ.

+ + +

'జగన్మోహనరావు కావాలె'

బి. ఏ. లెక్కలు రెండుభాగములుగ విభజింపబడినవి. (1) మెయిన్ (2) సబ్సిడరీ. రెండవదానిలో అస్థానమి విద్యార్థులు మంచిమార్కులు తెచ్చుకొనుటకు మంచి సహాయకారి. దీనికి అనుభవముగల ఆచార్యుడుంటే విద్యార్థులకెంతో మేలు. మాకు క్రొత్తగావచ్చిన శ్రీ టి. శ్రీనివాసన్ గారిని చేశారు. జగన్మోహనరావుగారు ఈసబ్జక్టు తీసుకొంటే బాగుంటుందని ఆయనకే చెప్పుకొన్నాము. ఆయన ప్రిన్సిపాలుగారిని అడుగమన్నారు. వారిని కలుసుకోగా యేమి ప్రయోజనం కలుగలేదు. కాలేజి కమిటీ కార్యదర్శిగారిని చూచాము. ఫలితం కనుపడలేదు. అస్థానమీ శ్రీ జగన్మోహనరావుగారు తీసుకొనని యెడల సబ్సిడరీ మేధమేటిక్స్‌లో మాకు ఆశ వుండదు. ప్రిన్సిపాలుగారు మా విన్నపాన్ని సహృదయంతో పునః పరిశీలనచేయుదరా, లేక పోతే కమిటీ సెక్రెటరీ సహాయపడుదరో జరిగితే ఎంతోకృతజ్ఞులము.

—ఒక బి.ఏ. సీనియర్ లెక్కల విద్యార్థి

—

...చేసి రిగిపోతుంటే ప్రభుత్వమిచ్చేధర చాలా తక్కువగా వుంటే, మేము రేపని సప్లయి చేయము కాని మీబద్ధ బలవంతముగా ధాన్యం వసూలు చేస్తామంటే ఏమంత సబబో ఆలోచించండి.

ప్రతి తాలూకాలో వున్న పరిస్థితుల యిబ్బందుల, ప్రభుత్వ దృష్టికి తేవాలి. యిప్పటి మన కలెక్టరు శ్రీ గోగప్పగారు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పాటుపడేవారుగాన, ప్రజా ప్రతినిధులు పదిమంది కట్టి ఆయా ప్రాంతాలలో సభలు జరిపి తెల్పండి. తాలూకాలకు నిర్ణయింపబడిన ధాన్యం ఎగుమతి, దిగుమతి కోటాలను ప్రజాభీష్టానికి అనుగుణ్యంగా చేయుటకు తాలూకా, జిల్లా ఆహార కమిటీసభ్యులంపని చేయాలి. లేకుంటే ప్రయోజనంలేదు.

ఇప్పటికీ కావలసినంత వర్షం లేనందున ఎదో కార్తె పోతుందనే భయంతో రైతులు మెట్టపైర్లు వేశారు. కాని ఎత్తుగాలికి పదును ఆరిపోవడంవల్ల పైర్లు బాగా పండే సూచన యీ సంవత్సరం సన్నగిల్లింది. అందువల్ల రైతాంగం తమ వద్దవున్న ధాన్యం పూర్తిగా వదలుటకు భయపడుతున్నారు. అందులో యిది వసూలుకు అనుకూలం. గనుక మిగులుదార్లనుండి వసూలుచేయు ధాన్యమును ఆ తాలూకాలలోనే నిల్వ వుంచాలి. లేనిచో కరువు నాడి ధాన్యం కొరకు కటకట పడవలసివచ్చునని గ్రామ ప్రజలు.

—

భూసంరక్షణకు చెట్లుప్రకృతి సిద్ధంగా లభించే సాధనాలు

(3 వ పేజీ తరువాయి)

అందరికీ తెలిసినదే. చెట్లు భూమి కొట్టుకొని పోకుండ రక్షిస్తవి. కుంభ వర్షాల కొత్తడినాటి మైదానాలను వరదలనుండి కాపాడుతవి. నీలగిరి కొండవాలులలో బంగాళాదుంపను పండించు టకై వృక్షాలను కొట్టేశారు. దానితో అక్కడ భూమి కొట్టుకొనిపోయి యెంతో నష్టం సంభవించింది. భూసంరక్షణకు చెట్లు ప్రకృతిసిద్ధంగా లభించే ఉత్తమ సాధనాలలో ఒకటి. కాబట్టి అడవుల పెంపకం మన ఆహారోత్పత్తి కార్యక్రమంలో ప్రధానస్థాన మలంకరించాలి.

గృహనిర్మాణానికి కలసిన కలపనిచ్చే చెట్లతోబాటు వంటచెరకునిచ్చే చెట్లనుకూడా పెంచాలి ఎరువుకుగాను ఆకునిచ్చే మొక్కలుపెంచేట్లు రైతులను ప్రోత్సహించాలి. కొన్ని ప్రాంతాలలో మొక్కలునాటుటకు రైతులకు రైసెన్సు లివ్వబడినవి. స్థానిక సంస్థలు, రహదారులశాఖ బాటల కిరుప్రక్కలా చెట్లు నాటించడంలో శ్రద్ధ వహించాలి. చెట్లనుకొట్టివేయుడం, మానుల వేరును తొలగించడం మున్నగు చర్యల నరికట్టుటలో ప్రత్యేక శ్రద్ధవహించవలెనని ప్రభుత్వం ఆదేశించింది. దొంగతనంగా చెట్లు కొట్టేవారిని పట్టియిచ్చిన గ్రామోద్యోగులకు, ప్రజలకు బహుమతులుకూడా యివ్వబడులవి. ఈ చెట్లు ప్రజల సొత్తు. అట్టివాని దుర్వినియోగాన్ని ప్రజలు సహించరాదు. '1948, 1949 జాతీయ వృక్షరోపణ వారంలో యిరవై లక్షల మొక్కలు నాటబడినవి. కాని యిప్పుడు గ్రామంలో ఏ కొన్ని...

భాగమైనా నిలబడినవి. మొక్కలు సురక్షితంగా పెరుగుటకు తలపిన చర్యలు గైకొనని పక్షంలో వానిని నాటడం వృథాయే కాగలదు. పశువులు, ముఖ్యంగా మేకలు మొక్కలలో పడుతున్నవని ఫిర్యాదులు వస్తున్నవి. బందిలదొడ్డిలో పెట్టబడిన పశువుల దాల్మానాలు పెంచబడ్డవి. మేకల విషయంలో ఇది 6 అ. నుండి 12 అ. పెంచబడింది.

దేశం మొత్తంమీద కోటి మొక్కలు నాటాలని వుద్దేశించబడింది. చెన్నరాష్ట్రంకూడా తన వంతు మొక్కలను నాటాలి. ప్రతి గ్రామం లోను కనీసం 500 మొక్కలనైనా నాటమని గ్రామోద్యోగులకు తెలియజేయబడింది. రైతులు తమ పైరు పొలాలయెడవలెనే అరణ్యాల యెడల కూడ శ్రద్ధ వహించాలి. భూమిపై మానవుడు వున్నంతకాలం వృక్షాలుకూడ వుండవలెనని యెల్లరూ జ్ఞాపకం వుంచుకోవాలి.

—'రాష్ట్ర సమాచారం' నుండి.

—

మెట్టతాలూకాలకు ధాన్యపు సరఫరాలు హెచ్చించవలెను

(3 వ పేజీ తరువాయి)

గుంటూరుజిల్లాలనుండి వేలకొలది బస్తాలబియ్యం దిగుమతి చేసుకుంటూవుండిరి. కాని కంట్రోల్లు అమలుజరిపినప్పటినుండి యీ తాలూకాకు నిర్ణయించిన కోటాక్కినా ఆఖరుకు యీ రోజు ప్రతి పాలకులకు పెంటరుకు 20 బస్తాల కోటాగతి పట్టింది. తాలూకాలో వసూలుకావలసినకోటా 11 వేల బస్తాలని కండ్లుమూసుకొని నిర్ణయించిన అధికారవర్గం, యీ సప్లయికోటాను పూర్తిగా తగ్గించి, డిపోలవద్దుచేయుడంలో ప్రజల్లో వ్యతిరేకభావం ప్రబలింది. మార్కెట్టులో నిశ్చయం ధర

—

నెల్లూరు జిల్లాకోర్టులో

O. P. No. 37 of 1950

పత్రి వెంకటసుబ్రహ్మణ్యం (వురఫ్) పి. వి. యస్. శాస్త్రి - రామలింగాపురము—నెల్లూరు

—పిటీషనరు.

కనిగిరి తా॥ అట్లవాండ్లపల్లె గ్రామకాపురస్తులు మైనర్లు: (1) అనుమల లక్ష్మీనృసింహా రాయణయ్య (2) ఆ లక్ష్మీనృసింహా రాయణమ్మ (3) ఆ సత్యనారాయణమ్మ. మీర్లకు కోర్టుతరఫున గార్డియనును ఏర్పాటు చేయుటనిమిత్తము పిటీషనరు పిటీషను పెట్టుకొని యున్నారు. అందువిషయమై ఎవరికైనా ఏదైనా ఆక్షేపణలున్న యెడల 2—9—50 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకుహాజరై తెల్పుకోవలెను.

—పి. ముత్యాలరాజు—పిటీషనరుప్లీడరు.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 134 of 50

నామాల రామారావుపరి (వురఫ్) రామయ్య —వాది.

(1) పంగిటి తిరుమలయ్య (2) పంగిటి తిరుమల కొండయ్య ... —ప్రతివాదు.

నోటీసు: యీ నెంబరువాదికి వ్రాయించియిచ్చిన Reconveyance ఖరారుమేరకు వాది ప్రతివాదులవల్ల విక్రయదస్తావేజును పొందగోరి వాది దావాదాఖలుచేసినాడు. ప్రతివాదులు సమనులు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. ప్రతివాదుల హాజరునిమిత్తం 29—8—50 తేదికి వాయిదా వున్నది. ప్రతివాదులకు ఆక్షేపణవున్న యెడల 29—8—50 తేది పై కోర్టువారి యెదుట హాజరై తెల్పుకోవలసినది.

—పచ్చర్ల సుబ్బరామయ్య—వాదిఅడ్వకేటు.

కడప స్మాల్‌కాజు కోర్టులో

S. C. No. 173 of 50

మహబూబుఆలీ ... —వాది.

యం. అహమ్మద్‌సాహెబు —ప్రతివాది.

పై నెంబరువాది ప్రతివాదిఅయిన మీ వలన రు 106—3—6 లకు దావా దాఖలుచేసినందున వాయిదా 18—8—1950 తేదికి వాయిదా వేయబడినది. గనుక మీరు సదరు 18—8—50 తేదినాటికి హాజరై మీయొక్క ఆక్షేపణ తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమందు దావా తీర్మానింపబడును.

—ఆర్. రంగనాథం—అడ్వకేటు.



శాశ్వత ఉబ్బసనివారిణి

కష్టంగా ఊపిరాడుట తగ్గించి, ఉబ్బసమును శాశ్వతంగా నివారించు శాస్త్రీయమైన ఔషధం. పురోహిత్ "శ్వాసహారి" వరుసగా 28 సంవత్సరములుగ ప్రసిద్ధి పొందియున్నది. 3, 6, 12 డోసుల పురోహిత్ "శ్వాసహారి" రు 3—8—0; 6/-; 10/- లకు అన్ని గొప్ప మందుల షాపులలోనూ — కెమిస్టులవద్దను యీ క్రింది వారివద్దను దొరకును.



పురోహిత్ శ్వాసహారి

డాక్టర్. పురోహిత్ ఫార్మసి, కొల్హాపూరు – (యం. యస్. యం. రైల్వే)

For Sale

A nice flash light 620 size Kodak Camera is for sale.

Plase Contact

ZAMIN RYOT.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

మామందు అమోఘంగా పనిచేస్తుంది. అవయవాలు మొద్దుబారినవెంటనే మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులుపడవలసిన పనిలేదు. వారం మందు రు 7/- లు.

బొమ్మా కేశవులు,

(పక్షవాతస్పెషలిస్టు) పంతపేట—నెల్లూరు.

కరెంటులేదని కొఱతపడ్డు

RESA

ALL WAVE

DRY BATTERY RADIOS

5 వాల్వులు

డ్రై బ్యాటరీ రేడియోలు



X 818 పెద్ద బ్యాటరీతో సహా :

రు 346/- (Nett)

దీనికి 1 సంవత్సరం గ్యారంటీ యివ్వబడును.

(3 months only for valves.)

యిది అన్ని విధముల గ్యారంటీగా పనిచేయగలదు. ఒకసారి చూచిన మీకే బోధపడును.

కృష్ణా అండు కంపెనీ

KRISHNA & CO.

AGENTS G.E.C. RADIOS

ట్రంకురోడ్డు – నెల్లూరు.

అందాన్ని - ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

డీనేచర్డు స్పిరిటు
బోలుసేలుగా D-I, D-III లైసెన్సు
దారులకు మాత్రము తక్కువ ధరకు విక్రయించబడును.
హోల్‌సేల్ స్టాకిస్టు
గునుపాటి రాజమన్నారు శెట్టి,
శిఖరంవారివీధి—నెల్లూరు.

కుష్ఠు బొల్లి
వగైరా మేహావ్యాధులు - సెగ - సవాయి
వ్యాధులకు గ్యారంటీచికిత్స.
క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి & కో.,
"ధన్వంతరాశ్రమము"
గోపాలపురం :: తూర్పుగోదావరి.

పరిణామశూలలకు
Gastric Deuodenal Uclears
దివ్యౌషధము



ఈవ్యాధి ఆహారము జీర్ణమగు నప్పుడు యేర్పడును. కడుపు నొప్పులు ఎన్ని సంవత్సరముల నుంచి యుండినను - యెంత పోటు వుప్పు సేవించి యుండినను - ఏవయస్సులో యుండినను గ్యారంటీగా 100/-కి నూరుకేసులు బాగుచేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం రు 20—0—0 లు.
అనేక వేలమందికి బాగుచేసియున్నాము.
పి. సుబ్రహ్మణ్యం—లక్ష్మీపురం—నెల్లూరు.
(పరిణామశూలలకు స్పెషలిస్టు)

గనోక్వైల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరం ఫార్మసీ రాజమండ్రి.

LIAQUATS IN AMERICA
NEWSMAN'S DIARY
(అమెరికాలో లియాకత్ అలీ)
BY
Sarat C. V. NARASIMHAM

1. Edited by an experienced Andhra Journalist in Karachi And published both in English and Urdu.
2. A unique book with 50 full-page illustrations on ivory art paper.
3. Highly acclaimed throughout Pakistan.
4. A useful brochure depicting Pakistan Prime Minister's recent visit to USA and Sanada "—H. E. Din Mohammad, Governor of Sind.
5. I am very much pleased to read your book"—H. E. Sardar Nishtar, Governor of West Punjab.
6. 'I am pleased to go through your book' — H. E. Sir Feroz Khan Noon, Governor of East Bengal.
7. "The title of the booklet makes a brief account of their historic tour available to the public in a hand form".-The Hon'ble Sir Mohammad Zafrullah Khan, Foreign Minister of Pakistan.
8. "It is very interesting"— Siayed Hashim Kaza, PAS. Adoni Administrator, Karachi.

Write to: *ZAMINRYOT*, NELLORE
— OR —
Sarat C. V. NARASIMHAM, Seva Kunj, Rambaugh Rd. KARACHI 1.—PAKISTAN.

నరసరావుపేట డి॥ ము॥ కోర్టులో.

O. S. 562 of 46 E. P. 375 49

చీరపురెడ్డి ఆదెమ్మ ... —వాది.

చీరపురెడ్డి శేషమ్మవగైరాలు —ప్రతివాదులు.

గుంటూరు డి॥ వినుకొండ తాలూకా నూజెండ్ల గ్రామంలోని ప్రతివాదులతాలూకు వేలం కావలసిన ఆస్తివివరం:- (1) డి॥ నె 31 రు, B గుర్తు రు 1—4—0 లు శిస్తుగల యం 0—99 ట్లు మింజాంవల రు 0—10—0 లు శిస్తుగల యం 0—44½ ట్లు భూమికిహద్దులు: [తూ] చీరపురెడ్డి రామయ్య [ద] శేగు వెంకటస్వామి [ప] జెవ్వాజి బ్రహ్మయ్య [ఉ] కర్నాటి వెంకటరెడ్డి వగైరా, యీహద్దుల లోని యం 0—22½ ట్లు షుమారు క్రయం రు 50/- (2) డి॥ నె 31 రు, A-గుర్తు రు 2—14—0 లు శిస్తుగల యం 2—31 ట్లు మింజాంవల రు 0—5—0 శిస్తుగల యం 0—25 ట్లకు హద్దులు: [తూ] పాతిపెట్టు సుబ్బారెడ్డి జాయింటువృద్ధి [ద] మిద్దెల అప్పయ్య [ప] చీరపురెడ్డి పుల్లమ్మ [ఉ] సీసం వెంకటస్వామి. యీ హద్దులలోని యం 0—25 ట్లు షుమారు క్రయం రు 50/- లు.

—వేలంవాయిదా 11—9—50.

—యసమంద్ర పాలుశికతా శ్రీ—వాదిప్లీడరు



దామరమడుగు

అన్ని ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా, మాధ్యమిక పాఠశాలలను వున్నత పాఠశాలలను, కళాశాలలుగా అభివృద్ధిపరుస్తూ, అసలు పాఠశాలలులేని గ్రామాలలో పాఠశాలలు స్థాపిస్తున్న యీ విద్యాభివృద్ధి దినాల్లలో మా గ్రామంలో వున్న ప్రాథమిక పాఠశాలను కూడా ఎత్తివేశారని చెప్పటకు సిగ్గుగావుంది.

ఏమైనా గ్రామస్తులకు శ్రద్ధ వుంటేగదా!

—సోదరుడు

సిద్దీపురం

హరిజన దినోత్సవం 30 తేది, ఈ ఫిర్కా డిప్యూటీ తాసిల్దారు శ్రీ వై. సీతారామయ్యగారి అధ్యక్షమున అత్యంత వైభవముగ జరిగింది. పచ్చని తోరణాలతో అలంకరించబడ్డ వీధులగుండా వూరేగింపు వెడలి, శ్రీరామాలయంలోకి ప్రవేశించగా, హరిజన ప్రవేశానికి శ్రీరాముడు ఆమందానందకందళితహృదయారవిందుడై, అర్చకునిచేత తీర్థం యిప్పించాడట.

అప్పుడే జరిగిన సభలో సీతారామయ్యగారు వర్ణభేదములు పాటించరాదని, అందరు ఐక్యతతో వుండవలెనని ప్రబోధించిరి. సభానంతరం ఛాయాచిత్రగ్రహణం, పిల్లలకు తినుబండారముల పంపకం జరిగింది. ఈ పవిత్ర దినోత్సవ కార్యక్రమానికి కొండారెడ్డి సుందరరామిరెడ్డి, గ్రామస్తులు సహకరించి విజయవంతం చేయడం ప్రశంసింపదగివుంది.

రామాపురం

మా గ్రామంలో గత 29 తేదీ ఒక బ్రాంచి పోస్టాఫీసు స్థాపించబడింది. ఈ పోస్టాఫీసుక్రింద రామాపురం, కాకొల్లువారిపల్లె, కొండారెడ్డిపల్లె, దక్కునూరు, తిమ్మారెడ్డిపల్లె, కవిగిరి తాలూకా తియగల్లదిన్నె గ్రామాలు చేరివుంటవి. ఇకమీదట పై గ్రామాలకు రామాపురం పోస్టాఫీసు కు వ్రాస్తేనే త్వరగాచేరును. లేకపోతే కొంత ఆలస్యమవుతుంది. ఇది గమనించగోరెదము.

—ఆర్. సుబ్బరాయుడు.

చెర్లోపాలెం

కోవూరు తాలూకా వేగూరు మజరా చెర్లోపాలెంలో కొమ్ములుకోసిన దున్నపోతు ఒకటి, దారి తప్పి వచ్చి చేరివున్నదని, ఎవరిదో గుర్తులుచెప్పి తోలుకొనిపోవచ్చునని యరగోటుపల్లె కోగిరెడ్డిగారు వ్రాస్తున్నారు. వారి అడ్రసు: చెర్లోపాలెం, ఇనమడుగు పోస్టు.

ఉదయగిరి

ఉదయగిరి హైస్కూలు బిల్డింగు సహాయనిధికి ప్రజలవద్ద విరాళములు సేకరించుటకు, ఒక కమిటీని స్థాపించియుండగా, కొందరు బాధ్యతలేని వ్యక్తులు అపేరుపెట్టి, కమిటీ రశీదు యివ్వకనే డబ్బు వసూలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రజలెల్లరు యీ మోసమునుగుర్తెరిగి, బాధ్యత గలిగిన కమిటీవారి రశీదు పొందనిదే డబ్బు యివ్వవద్దని మనవి.

—పల్లెకొండ ఓబయ్య,
కార్యదర్శి, తాలూకా కాంగ్రెసు.

కాళహస్తి

లోకల్ ఛాయిభట్ తీర్పు ప్రకారం ఎన్నికలోక్కగి శ్రీ ఓ.ఆర్. కుప్పుస్వామి అయ్యంగారు గారు యీక్రిందివారిని కాంగ్రెసు పంచాయితీ మెంబర్లుగా నిర్ణయించిరి.

1వ పంచాయితీ: దేలల్వారు నారాయణస్వామి, కె. రాఘవులునాయుడు, స్థానం వరకు రామగురుల్లు.

2వ పంచాయితీ: కోశల రాధాకృష్ణయ్య, తిరువీధుల అప్పయ్య, పేట వెంకటస్వామి.

3వ పంచాయితీ: వల్లం మునుస్వామిశెట్టి, బి. గురప్పశెట్టి, దొడ్డి రామయ్య, పో. బాల గురునాథంశెట్టి.

శ్రీ సుబ్బరామదాసుగారు తన నామినేషన్ను ఉపసంహరించుకొనిరి.

* * *

గద్వాల్ భావనగర్ రాజాగారు 31 తేది వుదయందిచ్చేసి, కాళహస్తీశ్వరుని సేవించి, తీర్థప్రసాదాలుపొంది, హనుగంటి వెంకటాద్రినాయుని రాజాగారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొని, కాంగ్రెసు సేవకుల విజ్ఞప్తులు ఆలకించి మద్రాసుకు వెళ్లినటులవంటేవాడారెను. పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ భక్తవత్సలంగారు స్థానిక కాంగ్రెసునాయకుల విన్నపములనువిని, చెంచేరు వగైరా ప్రాజెక్టులు త్వరలో ప్రారంభించెదమని తెలిపిరి.

చందలూరు

దుద్దులూరు ఫిర్కా వ్యవసాయ పోటీపరీక్షలు శ్రీ నూదసగుంట అంకమ్మచౌదరిగారి యాజమాన్యమున జరిగి, గెలుపొందిన వ్యవసాయదార్లకు బహుమతులు గ్రామాభివృద్ధి సంఘం ద్వారా యివ్వబడినవి. గతనెల 28 తేదీ శ్రీ ఓ. హెచ్. శివరామయ్యచౌదరిగారిచే వితెలెదెబెడెనే కొంటు కమిటీవారి లేడీదొర ప్రారంభింపబడింది. యీ క్రింద కనుపరచిన జమాఖర్చులుకూడా ఆమోదింపబడినవి.

విరాళములద్వారా జమలు రూ 1178 లు—ఖర్చులు. 'సంస్కారణ' నాటకమునకు 210; లేడీదొర 618; రిజర్వుఫండు 350; మొత్తముఖర్చు రూ 1178 లు.

— పి. వి

గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికలు

గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికలకు అన్నిస్థానాలకు నామినేషన్లు దాఖలు చేయబడ్డాయి. పొగాకు పండించు రైతుల తరపున నాలుగు స్థానాలు, పొగాకు వ్యాపారస్థుల తరఫున మూడుస్థానాలున్నవి.

గుంటూరు రైతుల సీటుకు శ్రీ రావెల సుబ్బారావుగారు కిసాన్ కాంగ్రెసు అభ్యర్థిగా, ఆ సీటుకే మరి యిద్దరు నామినేషన్లు దాఖలుచేశారు. ఒంగోలు డివిజను రైతుల సీటుకు కిసాన్ కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ పుల్లెల రత్తయ్యగారు నిలుస్తున్నారు. వ్యాపారస్తుల తరపునగల మూడు స్థానాలకు శ్రీ కోటపాటి అప్పులరావు, మారాల రామయ్య, గోపాలం వీరరాఘవరావుగారలు కిసాన్ కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయించబడ్డారు.

జిల్లాఅంతటికీగల వ్యాపారస్థుల 3,500 ఓట్లలో వ్యాపారంతో సంబంధమున్న రైతుల ఓట్లు 2,500 వున్నవని అందువలన ఈ అభ్యర్థులు సులువుగా గెలవగలరని భావిస్తున్నారు. రైతులు ఎన్నుకోవలసిన 4 సీట్లలో నర్సెనపల్లి, తెనాలి తాలూకా సీట్లలో కిసాన్ కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా గెలిచారు.

—మా. ప్ర.

చిత్ర జగత్

[2వ పేజీ కొరవ]

మంచిది" అని పుల్లారెడ్డిగారిచ్చిన సలహా. లక్షలాది ద్రవ్యాన్ని వినోదపు పన్నురూపంగా ప్రభుత్వం సేకరించవచ్చు. ఇంకా ఎన్నో పన్నులు వేసి అధికారంతో పరిశ్రమను క్రుంగదీయవచ్చు. కానీ ఏలాటి సహాయంమాత్రం చేయకూడదట!

*** *** ***

ఫిలిం ఫైనాన్సింగ్ కార్పొరేషన్ అవశ్యకత

పై విధమైన అమూల్య సలహాల నిచ్చినవారు ఎక్కువ అయిదు గనుక, అనుభవజ్ఞులు అసలు రంగంలోకిదిగి యదార్థపరిస్థితులతో సంబంధం కలవారు, ఫిలిం పరిశ్రమాభ్యుదయాన్ని మనసార వాంఛించేవారు ఏమి చెప్పారో అదే ముఖ్యంగా గమనించతగినది.

డిస్ట్రిబ్యూటర్లు ఇచ్చే పెట్టుబడిమీద అనేక చిత్రాల నిర్మాణానికి ఉపక్రమించబడటంవల్లనే నేటి చిత్రాలు ముఖ్యంగా లోపభూయిష్టంగా తయారవుతున్నాయి. నేటి మన చిత్రాల హీన ప్రమాణానికి అనేక కారణాలుండవచ్చు. కాని ముఖ్యకారణం మాత్రం అదే. కనుక ఫిలిం పరిశ్రమాభ్యుదయానికి బి. యన్. రెడ్డి. బలరామయ్య, మొదలైన ప్రముఖులంతా సూచించిన ప్రభుత్వ ఫిలిం ఫైనాన్సింగ్ కార్పొరేషన్ ఎంతైనా తోడ్పడగలదు. పన్నుల భారాన్ని తగ్గించటం, మరిన్ని ఉత్పత్తి అవకాశాలు కలిగించటం వినోదపన్నులో అధికభాగాన్ని ఈ పరిశ్రమకే వినియోగించడం— ఇత్యాది సలహాలన్నీ టెరీ విచారణ సంఘంవారి నిర్ణయానికే వదలిపెట్టగా, ఫిలిం ఫైనాన్సింగ్ కార్పోరేషన్ నెలకొల్పటం అత్యంత ప్రధానమైన విషయమని విచారణసంఘం వారికి నివేదిస్తున్నాను. —'ఆమంచర్ల'

పంచరంగులచిత్రాలు నిర్మించడానికి క్రొత్తపద్ధతి

భారతీయ శాస్త్రజ్ఞుని పరిశోధన

హుబ్లీనగరనివాసి డాక్టర్ డి. బి. భగవత్, ...న సాధారణ 'నలుపు-తెలుపు' ఫిలుములను పంచరంగులలోనికి మార్చే క్రొత్త పద్ధతి కనిపెట్టారని పి. టి. ఐ వార్త తెలుపుతున్నది. ఈ విధానానికి "స్పెక్ట్రా-కలర్" అని పేరుపెట్టారు. డా॥ భగవత్ గారు కనిపెట్టిన క్రొత్త విధానం పత్రికావిలేఖరులు, హుబ్లీనగర నివాసులఎదుట జూలై 23 తేది ఒక సినిమాహాల్లో ప్రదర్శింపబడింది.

ఆ సందర్భంలో డాక్టర్ భగవత్ ప్రసంగిస్తూ తానీపద్ధతిని ఇరవైఏండ్లు కృషిచేసి సాధించినట్లు వెల్లడించారు. మనచిత్రనిర్మాతలు భరించదగినంత స్వల్పవ్యయంతో సాధారణ "నలుపు-తెలుపు" పాజిటివ్ ఫిలిం కాపీనే ఇంద్రధనస్సులోని ఏడు రంగుల ఫిలిముగా మార్చవచ్చునట. విదేశీయులు ప్రయోగిస్తున్న "టెక్నికలర్" విధానంలో సాధారణ బ్లాక్-ఎండ్-వైట్ ఫిలిమునే వివిధ రంగులఫిలింగా మార్చటం సాధ్యంకాదు. భగవత్ గారి "స్పెక్ట్రాకలర్" పద్ధతిలో అపని సాధ్యం కావటమేగాక, ఒక్క-కాపీని తయారు చేసిన పిమ్మట క్రొత్తఖర్చులేకే ఎన్ని కాపీలైనా తీసుకోవచ్చునట.

ఈ పరిశోధనలకోసం భగవత్ గారు పన్నెండు సంవత్సరాల కృషిఫలను తయారుచేశారు. ఈ ప్రయో...

...గానికి అవసరమైన యంత్ర నిర్మాణంకూడా ఆయన సొంతగా సృష్టించినక్రమాన్ని అనుసరించి సాధారణ వడ్రంగిపనివారిచే తయారుచేయబడింది.

ఈ పరిశోధన విజయవంతమైతే చిత్ర నిర్మాణంలో నూతన శకం ప్రారంభంకావటమేగాక శాస్త్ర పరిశోధన విషయంలో భారతావని పేరు దశదిశలా వ్యాపించగలదు. డా॥ భగవత్ భారతావనికిఅఖండ యశస్సు సంపాదించిపెట్టిన ధీమంతులలో ఒకడు కాగలడు. ధన్యవాదాలు డాక్టర్ భగవత్!

బెల్జియందేశపు సినిమాహాల్లో 'యుద్ధం'

బెల్జియందేశంలోని బ్రస్సెల్సు నగరంలో ఒక సినిమాహాల్లో జూలై 23 తేదీ 'యుద్ధం' చెలరేగింది.

విదేండ్ల దేశ బహిష్కరణానంతరం బెల్జియం దేశానికి మరలివచ్చిన లియోపాల్డురాజుగారి పునరాగమన దృశ్యాల "న్యూస్‌రీల్" తెరపై ప్రదర్శించటంవల్ల రాజుకు అనుకూలురైనవారికీ ప్రతికూలురైనవారికీ మధ్య కొట్లాటంగా పోరాటం ప్రారంభమై వాగ్యుద్ధంలోనుంచి ముష్టియుద్ధానికి దిగింది. పోలీసువార్చ్చవచ్చి అంతా సరిచేశారు— యుద్ధం ఆగిపోయింది.

రైతు పంచాంగం

దేశారిష్టము

సింహారాశ్యంత, శని, సంచారమువలన, ప్రపంచయుద్ధ భీతి సూచింపవచ్చును.

వర్ష యోగము

ఆగస్టు 14 తేదీ మొదలు, సెప్టంబరు 12 తేదీ వరకు. శ్రావణ మాసము యీ మాసమున, ఆగస్టు 26 తేదీ శని. అస్తమయము, ఆగస్టు 29 తేదీ మొదలు సెప్టంబరు 19 తేదీ వరకు. అంగారకుడు, విశాఖా నక్షత్ర సంచారము. సెప్టంబరు 5 తేదీ శని, చలనము. కుజేతర. గ్రహములు. సుజాతీ, సంచార, సుయోగమువలన. పైర్లు కనుకూలముగ, మంచి వర్షము, కురియవచ్చును

ఆగస్టు 11, 12, 13. తేదీల యందు, చంద్ర, శుక్రులు, కటకరాశి, సంచార, సుయోగమువలన వర్షయోగమునకు హేతువు.

మఘకార్తె

ఆగస్టు 16 తేదీ మొదలు 30 తేదీ వరకు మఘకార్తె. పూర్ణజలరాశి యీ కార్తెయందు నెల్లూరు ప్రాంతమున, మాగాణి, భూములందు, వరినాటుటకు మంచి యిరువు.

ఆగస్టు తిథులు

12	శని. చతుర్దశి.	రాత్రి	10-30 గం, వ,
13	ఆది. ● అమావాస్య	,,	10-26 గం, వ,
14	సోమ. శ్రా॥శు పాడ్యమి	,,	9-56 గం, వ,
15	మంగళ. విదియ.	,,	8-54 గం, వ,

మంగళగారి తరితం, భారతీయ స్వాతంత్ర్య దినం ఉత్తర శృంగోన్నత చంద్రోదయం!

16	బుధ. తదియ.	,,	7-30 గం, వ,
17	గురు. చవితి.	సా॥	6-13 గం, వ,
18	శుక్ర. పంచమి	పగలు	3-40 గం, వ,

ఎరా:— ఆగస్టు 10 తేదీ మొదలు 19 తేదీ వరకు. ఉదయాస్తమయములు—

ఉదయం గం. 5-48 ని. అస్తమయం గం. 6-28

—విమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

సోషల్ లాడ్జి ★ ట్రంకురోడ్డు - నెల్లూరు

(వినాయకసినిమా ఎదుట)

కాయగూరల భోజనం రు 0—8—0

ఎలిటరీ భోజనం 0—12—0

క్యారియర్ 0-8-0, 0-12-0, 1-0-0

—యస్. వి. రెడ్డి.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్.

11, దక్షిణమాడవీధి – మైలాపూరు – మదరాసు.

బ్రాంచీలు:

7, పారంగపాణిపిళ్ల – తిరువళ్ళూరు.

15, బ్రాడ్వేవీధి – తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొర్కును. —



శాస్త్రీయమైన

భృంగా


మలకి తైలం

*

కల్యాశ్రమము

నెల్లూరు


కామినియా నూనె [రిజిష్టర్డు]



శిరోజములకు-మెదడుకు-అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును – తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసులు ఆనందము నొందుడు.

సువాసన గొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేరుమాలుపై చల్లకొనినచో చుట్టు ప్రక్కలవెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:-Anglo-Indian Drug & Chemical Co. BOMBAY

ప్రశ్నలు, సమాధానాలు

ప్ర: "రంగా, గోపాలరెడ్డిగారిలా కాంగ్రెస్‌లో వేరు వేయ ముఠాలను సందిందించిన వారుగదా. యిద్దరుపట్లా అభిమానంగా వుండడంలో 'జమీందారైతు' పాలసీ ఏమిటి?"

స: ఇరువురూ కాంగ్రెస్ వాళ్ళే కాబట్టి, యిరువుర్ని ఏకంచేయడానికి ప్రయత్నించడం, ఆదిపాధ్యంగానప్పుడు నెల్లూరుజిల్లా వరకు తిల్లా అభ్యుదయార్థం ఆన్నిపక్షాలను ఏకంచేయడానికి కృషిచల్పడం ఆదీపీలంగాపోతే, గోపాలరెడ్డిగారిపక్షాన్ని బలపరచడం.

●

ప్ర: ఇక్కడ గోపాలరెడ్డిగారి పక్షాన్ని బలపరచడం. అక్కడ రంగాగారిపక్షాన్ని బలపరచడం యివి రెండు వరస్పర విరుద్ధంగదా?

స: మొదటనే చెప్పినట్లు, యిరువురు ఒక కాంగ్రెస్ పక్షానికి సంబంధించినవాళ్ళే కాబట్టి, కాంగ్రెస్ పాలసీకి యిరువురూ బద్ధులేకాబట్టి, రాజకీయపక్షభేదంలేదు. జిల్లాలో ముఖాలుచీర్చడి నందువ ప్రజాకార్యములు చెడిపోతవి కాబట్టిన్నీ, గోపాలరెడ్డిగారు పరిపాలనావ్యవహారంలో చాల భాగం వుండేవారిలో వ్యాయ దృష్ట్యా నిష్పాక్షికంగా వుండేవాడు కాబట్టిన్నీ, వారిపక్షం జిల్లా రాజకీయం ఒకరుడుకులు లేకుండా వుడవడానికి తోడ్పడుతు ని కాబట్టిన్నీ, యి రర తిల్లాలవలె ఎక్కువమంది రాజకీయనాయకులు యీజిల్లాలో లేరు కాబట్టిన్నీ, వున్న కొద్దిమంది భిన్నాభిన్నాలయిపోయిన ఎడల ప్రజాకార్యములకు భంగం ఏర్పడుతుంది కాబట్టిన్నీ, ఋణాత్మకం మాస్యలం. వ్యక్తిద్వేషం ఈర్ష్యలతో కార్యభంగం చేయడం కాబట్టిన్నీ ఆ పక్షాన్ని బలపరుస్తున్నాము. కాని గోపాలరెడ్డిగారి స్వంత అభిప్రాయాలతో మాకు సంబంధంలేదు.

రంగాగారి విషయంలో వారిపాలసీలో మేము ఏకీభవిస్తాముకాబట్టి, జిల్లారాజకీయాలకు భంగంలేకుండా వారిన్నివిధాలా బలపరచడమే మాఅభిమతం.

●

ప్ర: జిల్లానుండి రాష్ట్రకాంగ్రెస్ సభ్యుల ఎన్నిక జరుగుతుంది కాబట్టి, వారిద్వారా నే రాష్ట్రకాంగ్రెస్‌ను అధ్యక్షుని ఎన్నిక జరుగవలసి వుంటుంది కాబట్టి, రాష్ట్రకాంగ్రెస్‌ను సభ్యుల ఎన్నిక విషయంలో మీఅభిప్రాయమేమి?

స: జిల్లాలో వారివారి పలుకుబడినిబట్టి, వచ్చిన సభ్యులలో ఏపక్షంవారు ఆ పక్షంవారిని బలపరచవచ్చును. ఇక్కడ యిప్పటివరకు ఆలాటి ఘర్షణ ఏమీరాలేదు. రావడానికీయూడా అస్కారంలేదు. ఒక సాధ్యం:— దర్శిలో మహానంద పక్షంవారు వచ్చినఎడల రంగాగారికి ఓటు చేస్తారని కారణంతో, మాటనిాద నిలబడేవాడని యిరుపక్షాలకు మధ్యవర్తిగా ముసలాకడ్డిని నిలబెడుతున్నాడు వీ. సి. కడ్డి. ఆ సందర్భంలో మేమేమి ఘర్షణపడడంలేదు. వచ్చిన సభ్యులలో యిష్టమున్నవారు రంగాగారికి ఓటు చేయవచ్చునని మేము బహిరంగంగానే ప్రకటిస్తాము, వారు యిష్టపడితే ఓటుచేయవచ్చు, లేకపోతే చేయకపోవచ్చు. అంతేగాని వారినిపరోక్షంగా, రహస్యంగా బెదిరింతంగా, టక్కుటమారి విద్యలతో మార్చడంగాని, బెదరగొట్టడంగాని వీమివుండబోదు. ఈ విషయం శ్రీ గోపాలరెడ్డిగారికి, రంగాగారికి స్పష్టంగా తెలిసించే. గతఎన్నికలలోనూడా యీ విధంగానే జరిగింది. వీ పారపాచ్చులు రాకోకూ

మా పిజ్ఞప్తి

చందా రు 10

"జమీందారైతు" పత్రికను స్థాపించి యిప్పటికి 21 సంగీము లైనది. ఇప్పటి వరకు కష్టాలకోర్చి దీక్షతో పత్రిక ఆగకుండా ఎట్లో నిర్వహణ సాగుతూ వున్నది. ఈ పత్రికచందా యెప్పుడూ, అంటే ప్రథమాన్నుండీ కూడా స్వల్పము. పత్రిక ప్రాముఖ్యానికి అందుకాటులో వుండాలి వుద్దేశ్యముతో ఆ ప్రకారము నిర్ణయించబడినది. కాని కాను కాను, ఎన్ని విరాళములు సేకరించినా, ఎంత ప్రకటనలిచ్చినా వాటన్నిటినీ, చందాదారులు చెల్లించు మొత్తముతో కలిపి నప్పటికీ నిర్వహణకు అందడములేదు. టీకాలు - కాగితం - సీరా - మిషినరీ, ఒకటేమిటి, పత్రికనిర్వహణా కాలమీన ప్రతివస్తువు ధర ఒకటికి నాలుగు రెట్లు పెరిగిపోయింది. ఇది అందరకూ తెలిసిన విషయమే—

అందుచేత విశేష, యిక చందాను పెంచక తప్పనిదికాదు. ఈ సంవత్సరం ఆగస్టు 1 తేది నుండి జమీందారైతు చందా రు 6-4-0 ల నుండి రు 10—0—0 లకు పెంచినాము. అందరూకూడ యీ పత్రికయందు అభిమానముంచి — ఆదరించి నిర్వహణలో సాయపడ వలసినదిగా కోరుచున్నాము—

ఇప్పటికే యీ సంవత్సరానికి చందాలు చెల్లించినవారు కొరవమాపాలకుపెంచి నచందా దామాషా చెల్లించవలెను.

నెల్లూరు వెంకటాద్రినాయుడు
మేనేజింగుఎడిటరు.

ఒకటి రెండు తప్పులు క్రమక్రమంగా సరిదిద్దుకొని ఈ పత్రిక ఒక ఉత్తమ పత్రికగా రూపొందాలని వుద్దేశ్యముతో ఈ పత్రికను స్థాపించినాము. ఈ పత్రిక ఒక ప్రత్యేక వ్యక్తికి సంబంధించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక పార్టీకి సంబంధించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక కులానికి సంబంధించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక మతానికి సంబంధించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక ప్రాంతానికి సంబంధించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక వ్యక్తి ప్రయోజనార్థం స్థాపించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక పార్టీ ప్రయోజనార్థం స్థాపించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక కులం ప్రయోజనార్థం స్థాపించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక మతం ప్రయోజనార్థం స్థాపించినది కాదు. ఈ పత్రిక ఒక ప్రత్యేక ప్రాంతం ప్రయోజనార్థం స్థాప